RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 125 ఆదివారం, ఆగష్టు 31 2025, పేజీలు - 8 వెల : 3/-




# తెలంగాణలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత

# కీలక నిర్ణయం తీసుకున్న కేబినెట్



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ చట్టంలో రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. గతంలో జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో కొత్త బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. అలాగే.. విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నిర్ణయాలు వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంలో సహాయపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న 50 శాతం రిజర్వేషన్ పరిమితిని సడలించే దిశగా ముందడుగు వేసింది. రిజర్వేషన్ల విషయంలో పరిమితిని ఎత్తివేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర కేబినెట్ చర్చల అనంతరం.. బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా బీసీ వర్గాల వారికి విద్య, ఉద్యోగ అవకాశాలు విస్తరించనున్నాయి.దీనికి ప్రభుత్వం ముందుగా పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285లో సవరణలు చేయాలని నిర్ణయించింది. ఈ మార్పుతో పంచాయతీ ఎన్నికలలో బీసీ వర్గాల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుంది. స్థానిక సంస్థలలో బీసీలకు ఎక్కువ స్థానాలు లభించడం ద్వారా సామాజిక సమానత్వం బలోపేతం అవుతుంది. తర్వాత.. ప్రభుత్వం 50 శాతం సీలింగ్ తొలగింపుపై చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టే యత్నం చేయనుంది. దీని ఫలితంగా బీసీతో పాటు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా విస్తృత ప్రయోజనం కలుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న పరిమితి తొలగించబడితే.. వెనుకబడిన వర్గాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో మరిన్ని అవకాశాలు లభిస్తాయి.

## చైనా చేరుకున్న ప్రధాని మోదీ ఏడేళ్ల తర్వాత తొలిసారి



**చైనా :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా చేరుకున్నారు. దాదాపు ఏడేళ్ల తర్వాత బీజింగ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా టియాంజిన్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రధానికి రెడ్‌కార్పెట్ వేసి అక్కడి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలోపాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా తొలిరోజు అంటే ఆగస్టు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.కాగా, ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనాఅధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదే శాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత నిరుడు అక్టోబర్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశ మయ్యాక ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ జరిగింది. నేరుగా విమాన సర్వీసులు, కైలాస్ మాన సరోవర్ యాత్రను పునరుద్ధరించేందుకు ఈ సంవత్సరం జూన్‌లో ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ ఎస్‌సీఓ సమ్మిట్‌కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా మధ్య, పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు చెందిన దాదాపు 20 మందికిపైగా ప్రపంచ నాయకులకు ఆహ్వానం అందింది.

## తెలంగాణ అసెంబ్లీ వాయిదా

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడ్డాయి. జూబ్లీహిల్స్ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి శాసనసభ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్ రెడ్డి సభలో సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానంద, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు.. గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానాన్ని బలపరిచారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆ తర్వాత సభను ఆదివారం(మార్చి 31) ఉదయం 9 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు

## ఆ ప్రాజెక్టు అత్యంత కీలకం

### తెలంగాణ నాయకులు అర్థం చేసుకోవాలి



**అమరావతి :** పోలవరం –బనకచర్ల ప్రాజెక్టు అత్యంత కీలకం.. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కరువు అనే సమస్య ఉండదు.. తెలంగాణ నాయకులు కూడా అర్థం చేసుకోవాలి.. అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రెండు తెలుగురాష్ట్రాలకు నదుల అనుసంధానం అవసరం అంటూ పేర్కొన్నారు. మంచి పనులు చేస్తుంటే కొందరు అడ్డుకు ంటున్నారు.. విషవృక్షంలా కొందరు మారి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పం నియోజక వర్గానికి కృష్ణా జలాలు తరలించారు. ఈ సందర్భంగా అక్కడ జలహారతి నిర్వహించారు చంద్రబాబు నాయుడు.. అనంతరం జరిగిన బహిరంగసభలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. కుప్పంలో రప్పా రప్పా రాజకీయం చేయాలనుకున్నారు.. కానీ పులివెందుల, ఒంటిమిట్టలో ఏం జరిగింది.. అంటూ చంద్రబాబు వివరించారు.కుప్పం నియోజక ´వర్గానికి భారీగా పెట్టుబడులు తీసుకొస్తున్నాం.. అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో సినిమా సెట్టింగ్ వేసి మోసం చేసిన చరిత్ర వైసీపీది..అమరావతిలో రూ.5వేల కోట్లు పెట్టి తాత్కాలిక భవనాలు కట్టిన చరిత్ర టీడీపీది అని గుడివాడ అమర్‌నాథ్ సెటైర్లు వేశారు. పవన్ కల్యాణ్ పర్యటనకు వెళ్లినప్పుడు పీఓపీ స్లాబ్ కూలినట్లుగా ఉన్న ఫొటోలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫొటోలు చూస్తుంటే అది పడిపోయినట్లుగా లేదని.. కుప్పం నియోజక వర్గానికి కృష్ణా జలాలు తరలించారు. ఈ సందర్భంగా అక్కడ జలహారతి నిర్వహించారు చంద్రబాబు నాయుడు.. నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమ ఒకప్పుడు రతనాల సీమ, ఇప్పుడు రాళ్ల సీమగా మారిందన్నారు. డిసెంబర్‌లో కుప్పంలో ఎయిర్‌పోర్టు ప్రారంభిస్తామని.. చంద్రబాబు పేర్కొన్నారు.


## అసెంబ్లీలో వార్‌కు సిద్ధం



**హైదరాబాద్ :** : ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో బిగ్‌వార్ జరగబోతోంది. ఓవైపు కాళేశ్వరం రిపోర్ట్ మరోవైపు వర్షాలు.. యూరియా కొరత.. బీసీ కోటా గురించి అసెంబ్లీలో పెద్ద రచ్చ జరిగే చాన్స్ ఉంది. అధికార కాంగ్రెస్‌పార్టీ, బీఆర్ఎస్‌ల మధ్య వీటిపై మాటల యుద్ధం జరిగే అవకాశం ఉంది. రాబోయే నాలుగైదు రోజులు ఈ అసెంబ్లీ వార్ ఎలా ఉంటుందన్నది కీలకంగా మారింది. ముఖ్యంగా ఈ సమావేశాల్లో కాళేశ్వరంపై కమిషన్ నివేదిక గురించి చర్చించడమే ప్రధాన అజెండా. ఇది అత్యంత కీలకమైన అంశం కావడంతో దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య వాడీవేడీగా చర్చలు జరిగే అవకాశం ఉంది. సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏ వ్యూహంతో ముందుకు పోతారు.. ఎవరు పైచేయి సాధిస్తారో అనేది చర్చనీయాంశంగా మారింది. తొలి రోజు ఇలాతెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ఇటీవల మృతిచెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ )పై, మండలిలో మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి పై సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి సభ్యులు నివాళులర్పించారు. సంతాప తీర్మానాలపై చర్చ అనంతరం సమావేశాలు మర్నాటికి వాయిదా వేశారు. కాళేశ్వరం రిపోర్ట్ పై ఫస్ట్ ఫైట్ అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరంపై ఈసారి హైవోల్టేజ్ వార్ ఖాయమే. ఎందుకంటే అక్కడ చర్చించబోయేది కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పైనే. 2023 అక్టోబర్ లో మేడిగడ్డ కుంగడంతో మొదలైన కాళేశ్వరం హీట్.. తాజాగా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్టడీ చేయడం, ఓపెన్ కోర్టు విచారణ తర్వాత 650 పేజీల రిపోర్ట్ రెడీ చేయడం.. ఇందులో కేసీఆర్ నిర్ణయాలే శాపంగా మారాయని తేల్చడంతో హైవోల్టేజ్ పొలిటికల్ హీట్ ఖాయమే. ఒకపక్క అధికార కాంగ్రెస్ కాళేశ్వరం కూలేశ్వరం అనే నినాదాన్ని తెరపైకి తెచ్చింది. నాణ్యత డొల్ల అని గట్టిగా వాదిస్తోంది. మరోపక్క ఇటీవల కురుస్తోన్న వర్షాలకు ప్రాజెక్ట్ చెక్కు చెదరలేదని బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసి హల్ చల్ చేసింది. కాళేశ్వరం విషయంలో గట్టిగానే వాదోపవాదాలు జరిగే అవకాశాలున్నాయి.

## భారత యుద్ధ నౌకలన్నీ

### స్వదేశంలోనే తయారవుతాయి



**న్యూ ఢిల్లీ :** 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యం సాకారమయ్యేలా భవిష్యత్తులో భారత యుద్ధ నౌకలన్నీ స్వదేశంలో తయారవుతాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్‌లో మంత్రి ప్రసంగిస్తూ ఈ కామెంట్స్ చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత రక్షణ రంగ సామర్థ్యాలను ప్రపంచం ప్రత్యక్షంగా చూసిందని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.'ఆపరేషన్ సిందూర్ కొన్ని రోజుల పాటు సాగిన యుద్ధంలా అనిపించొచ్చు కానీ దాని వెనకాల బహుళ అంచెల వ్యూహం, సుదీర్ఘకాలం పాటు సాగిన సన్నద్ధత ఉన్నాయి. మన దళాలు, ఆయుధ సంపత్తి, అత్యంత కచ్చితత్వంలో శత్రుమూకలను ధ్వంసం చేసిన వైనం.. దీర్ఘకాలిక ప్రణాళిక అవసరాన్ని చాటి చెబుతోంది. దీర్ఘకాలిక లక్ష్యాలు, దార్శనికత, సన్నద్ధత, సమన్వయం లేనిదే ఏ మిషన్‌లోనూ విజయం సాధించలేము"2014లో మన రక్షణ రంగ ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ఇది ప్రస్తుతం రూ.24 వేల కోట్లకు చేరుకుంది. భారత్ ఇక ఎంతమాత్రం రక్షణ రంగంలో కేవలం కొనుగోలుదారు మాత్రమే కాదని ఈ విషయం రుజువు చేస్తోంది. సామర్థ్యాలను ప్రపంచం ఇది మన భవిష్యత్తుకు భద్రతను ఇస్తుంది. ప్రపంచ దేశాల్లో మనను ముందు వరుసలో నిలుపు తుంది' అని మంత్రి అన్నారు ఇటీవల భారత నావికాదళంలో ప్రవేశపెట్టిన నీల్గిరి తరగతి ఫ్రిగేట్ నావల్లో 75 శాతం స్వదేశీ పరికరాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ స్థాయిలో స్వదేశీ పరికరాల అభివృద్ధి భారత్‌కు వ్యూహాత్మక స్వేచ్ఛను ఇస్తుందని మంత్రి అన్నారు.

## సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు

### తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్, ఆగస్టు 30:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది.అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్

### అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :** కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగనుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఉ.9 గంటలకు శాసనసభలో రిపోర్ట్ ప్రవేశపెట్టబోతున్నారు. అనంతరం ఉ.9:30 గంటలకు కేరళ వెళ్లి, సా.3:40 కి తిరిగి అసెంబ్లీకి సీఎం రేవంత్ చేరుకు ంటారు.ఇలా ఉండగా, రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీఏసీ సమావేశం నిర్వహించారు. స్పీకర్ కార్యాలయంలో మొదలైన బీఏసీ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరుకాగా, బీఆర్ఎస్ నుండి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. బీజేపీ నుండి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీఏసీ సమావేశానికి హాజరయ్యారు. అయితే, బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్ మధ్యలోనే వాకౌట్ చేసింది. ఎరువుల కొరత , వరదలపై చర్చించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టుబట్టింది. అయితే, ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీనికి నిరసనగా బీఏసీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్ చేసింది.ఇలా ఉండగా, అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్క మీడియాతో చిట్ చాట్ జరిపారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై చర్చ అంటే బిఆర్ఎస్ కు భయం ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. కోర్ట్ లో ఏం తేలకపోవడంతో యూరియా అంశాన్ని బిఆర్ఎస్ తెరపైకి విమర్శించారు. కాళేశ్వరం పై చర్చ జరగకుండా ఉండేందుకు యూరియా పేరు తో బిఆర్ఎస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కాళేశ్వరం రిపోర్ట్ అసెంబ్లీ పెట్టకుండా ఉండేం దుకు బిఆర్ఎస్ శతవిధాల ప్రయత్నం చేస్తోందని మంత్రి అన్నారు.

# అధికారాలు పట్టవా. ఆంక్షలు, నిబంధనలు ఎవరికీ

**- మాజీ కౌన్సిలర్లకూ,ధనికులకు ఒకలెక్కా. సామాన్య జనానికి ఒకలెక్కా**
**- దమ్మాయిగూడ మున్సిపాలిటీ తీరు.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో ఒక్కో వర్గానికి ఒక్కో లెక్కా.. కీసర మెయిన్ రోడ్డు లో వ్యాపార సముదాయా నిర్మాణాలు మున్సిపాలిటీ కి ఆదాయం చేకూరుతుంది. కానీ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా రేకుల షెడ్డు నిర్మాణం వల్ల దమ్మాయిగూడ మున్సిపాలిటీకి ఆదాయనికి గండి పడుతుంది. మరియు దమ్మాయిగూడ మున్సిపాలిటీ దమ్మాయిగూడ మెయిన్ రోడ్డు కు భారీ షెడ్డు నిర్మాణం జరుగుతుంది. ఇది తాజా మాజీ కౌన్సిలర్ వాసుపతి రమేశ్ గౌడ్ ది కావడం ప్రాధాన్యత సంతరించుకొంది. మాజీ కౌన్సిలర్ అధికార నిబంధనలు పాటించరా అని ప్రజలు ముక్కునా వెలుసుకుంటున్నారు. పలు పత్రికల్లో ఇలాంటి కథనాలు ప్రచురించినా దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్






వెంకట్ రెడ్డి, టౌన్ ప్లాన్ విభాగం అధికారి మౌనం వహిస్తున్నారు.,ఎందుకు అని మున్సిపాలిటీ ప్రజలు వాపోతున్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో నీ బండ్ల గుడ లో ఒక సామాన్య ,మధ్యతరగతి వ్యాపార సముదాయనికి ముందరా చిన్నపాటి సెడ్డూ వేస్తున్నా సమయం లో దమ్మాయి గూడ మున్సిపాలిటీ యంత్రాంగం కులదోసి, పని ఆపుచేశారు. మరియు సామాన్య,మధ్యతరగతి ప్రజల ఇంటి పన్ను చెల్లింపు లో ఆలస్యానికి నేల నేల వడ్డీ పై వడ్డీ వేస్తూ,దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజలను ముక్కుపిండి మరీ వసూల్లు చేస్తున్నారూ. అసలు అధికారాలు ఎవరికీ కోసం, ఆంక్షలు,నిబంధనలు లు ఎవరి కోసం అని ప్రశ్నిస్తున్నారు.ఆంక్షలు, నిబంధనాలు ధనికులకు , మాజీ కౌన్సిలర్లకూ ఒక రకంగానా, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మరొక రకంగా ఉంటాయన్నాట్టు దమ్మాయిగూడ మున్సిపాలిటీ వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు అందరికి ఒకే రకంగా నిబంధనలు ఉంటాయనీ తెలిసేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఫలించిన చంద్రారెడ్డి రోడ్డు నిర్మాణ పనుల వేగంవతప్రక్రియా దరఖాస్తు

**- విచారణ కై విచ్చేసినా అధికారిక యంత్రాంగం.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్ తరఫున మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ సమర్పించిన వినతిని పరిగణనలోకి తీసుకొని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మరియు హెచ్ఆర్‌డీసీఎల్‌కి చెందిన ఉన్నతాధికారులు శనివారం నాడు నాగారం%-%యెన్నంపేట్ రోడ్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ తనిఖీ, చీఫ్ సెక్రటరీ ఇలంబరతి ఐఏఎస్ సూచనల మేరకు ఇంజినీర్–ఇన్–చీఫ్‌ను రెండు రోజుల్లో సమీక్ష నిర్వహించి వివరమైన నివేదిక సమర్పించాలనే ఆదేశాల మేరకు జరిగింది. తనిఖీ సందర్భంగా అధికారులు నిర్మాణ పురోగతి, ప్రమాదస్థల ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ఆలస్యం జరిగిన కారణాలను పరిశీలించారు.ఆలస్యమైన పనులను వేగవంతం



చేయడానికి చర్యలు తీసుకుంటామని, అదనపు మానవ వనరులు మరియు యంత్రాంగాన్ని మోహరించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. రోడ్ పూర్తి అయ్యే వరకు



ప్రమాదాల నివారణకు తక్షణ భద్రతా ఏర్పాట్లు చేపడతామని కూడా వారు హామీ ఇచ్చారు.పనుల వేగవంతీకరణ కోసం దీర్ఘకాలంగా కృషి చేస్తున్న మాజీ ఛైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, “అధికారుల తనిఖీ ద్వారా ప్రభుత్వం ఈ అంశాన్ని ఎంతగానో గంభీరంగా తీసుకుంటుందన్నది స్పష్టమవుతోంది. అని అన్నారు.

# పదవీ విరమణ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు

కొమ్ము క్రిష్ణపాల్ అల్వాల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవీ విరమణఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,కండ్లకోయ మహేందర్ పాల్గొని క్రిష్ణపాల్ సార్ గారిని మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించి పూల మాలతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కొమ్ము క్రిష్ణపాల్ గారు తన సేవా కాలమంతా విద్యారంగ అభివృద్ధి,విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి విశేష కృషి చేశారని ప్రశంసించారు.ఒక ఉపాధ్యాయుడి కృషి సమాజ భవిష్యత్తుకు




పునాది వంటిదని,ఆయన సేవలు గుర్తించదగినవని అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా సమాజానికి మార్గదర్శకత్వం అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యాలయంలో ఉపాధ్యాయులు రాంమోహన్,కవిత మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారామణ, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,కండ్లకోయ మహేందర్,కొమ్ము ప్రభాకర్,కొమ్ము రాజ్ కుమార్,క్రిష్ణపాల్ గారి కుటుంబ సభ్యులు, మిత్రులు,శ్రేయోభిలాషులు,డబిల్ పూర్ గ్రామ పుర ప్రముఖులు, అల్వాల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందించిన స్వద్ కొల్లార్ గేటెడ్ కమ్యూనిటీ

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్శంకర్ పల్లి మండల పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్వద కొల్లార్ గేటెడ్ కమ్యూనిటీ వారు పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్న ఉద్దేశంతో పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ ప్రెసిడెంట్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకుంటారని అలాంటివారికి స్వచ్ఛమైన నీరు అంది ంచాలన్న ఉద్దేశంతో నీటి శుద్ధి యంత్రం అందించడం జరిగిం దని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షిం చారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనానికి ముందు వెళ్లేటప్పుడు చేతులు సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు అభిలాష గుహ, రోహిత్ రెడ్డి, కిరణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేష్, తాహిర్ అలీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందినా ప్రజాప్రతినిధులు

**- మాజీ కౌన్సిలర్ హరిబాబు, మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లోని స్థానిక బి.బి. సి కాలనీలో విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లల్ని మరియు వారి తల్లిదండ్రులని గణపతి ఉత్సవాల సందర్భంగా బి.ఆర్.ఎస్. సీనియర్ సభ్యులు సి.హెచ్. సాయినాథ్ గౌడ్ మరియు కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యులు హరిబాబు ఆధ్వర్యంలో అభినందించడం జరిగినది. అలాగే, ఐఐటి జేఈఈ 2025 వ సంవత్సరంలో 28వ ర్యాంక్ సాధించి మద్రాస్ ఐఐటీలో సీటు పొందినటువంటి ప్రగ్నేష్ కిరణ్ ని, 766వ ర్యాంకు సాధించి ఐఐటి బొంబాయి లో సీటు సాధించిన ఇందుప్రియ ని, 8030 వ ఎంసెట్ ర్యాంక్ సాధించి విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీలో సీటు పొందిన లాస్యశ్రీ ని, 573 మార్కులు పదవ తరగతిలో సాధించిన చిన్నారి గౌరీ ని, 574 మార్కులు 10వ తరగతి సాధించిన చిరంజీవి రామ్ చరణ్ ని మరియు వారి తల్లిదండ్రులని ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీ కార్య నిర్వాహక సభ్యులు రతన్ నాయక్, సతీష్ కుమార్ ఎం, హరిలాల్, శివరామ్ , ఏ సతీష్, వీరభద్ర చారి, లక్ష్మీనరసయ్య, రాజన్ , కాలనీ కుటుంబ సభ్యులు, ఇతర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు

**- అనంతారం మాజీ ఉపసర్పంచ్ చిమ్ముల నరేందర్ రెడ్డి**



గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని.. అనంతారం గ్రామ మాజీ ఉపసర్పంచ్, సిజిఆర్ ట్రస్ట్ వైస్ ఛైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్త షూలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ఇలాంటి సహాయాలు, సహకారాలు కొనసాగించాలన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, విద్యాభివృద్ధికి మేలైన ఉదాహరణ అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్, సుజాత,నాయకులు యాదిరెడ్డి, గోపాల్, మహేష్ యాదవ్, లక్ష్మణ్, సాయి రెడ్డి, రమణ, నర్సింలు, సాయి గౌడ్, దాసు, కుమార్, రాజేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం కేంద్రాల ముందు బారులు తీరిన రైతులు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు యూరియా కోసం బారులు తీరారు. యూరియా సరఫరాపై కొనసాగుతున్న అనిస్థితి నేపథ్యంలో రైతులు కేంద్రాల ముందు బారులు తీరారు. సరిపడ యూరియా బస్తాలను తక్షణమే సరఫరా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. యూరియా సరఫరా లో ఆలస్యంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



# విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:
జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ ప్రాధాన్యత గల అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని చిత్రాలు గీశారు. చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.




సీడ్ బాల్స్ నాటిన విద్యార్థులు గత వారం రోజులుగా కొడకంచి గ్రామంలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు సీడ్ బాల్స్ తయారు చేసి స్థానిక అమ్మ చెరువు సమీపంలో శనివారం భూమిలో నాటారు. పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ ఫౌండేషన్ సభ్యులు వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులతో చేపట్టారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు సంయుక్తంగా చెరువు కట్ట పొడవున దాదాపు 300 పండ్లు పూల మొక్కల సీడ్ బాల్స్ లను భూమిలో నాటారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రేమావతి ఉపాధ్యాయులు మొగిలి మాల ఫౌండేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ సుందర్ గజేంద్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తకు ఆర్థిక సాయం

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త యూనుస్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిన వెంటనే సిజిఆర్ ట్రస్ట్ ఛైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పందించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే తత్వం కలిగిన ఆయన, గాయపడిన యూనుస్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.



# గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి



మేడ్చల్ వాస్తవ తెలంగాణ మేడ్చల్ మున్సిపాలిటీలోని మేడ్చల్ పట్టణంలో కేఎల్ఆర్ వెంచర్ మహేశ్వర అపార్ట్మెంట్ లో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు చిన్నలు పెద్దలు కాలనీవాసులకు క్షేమం కలగాలని గణపతి పూజ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో శంభు ప్రభాకర్ రామలింగం బయన్న జగదీష్ పంతులు కృష్ణమూర్తి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలపై రాజకీయ పార్టీల ఆరోపణ కృష్ణ



**చౌటకూర్ //వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 30**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శివ కుమార్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 1 సోమవారం శంకర్‌పల్లికి రానున్న సినీ నటుడు మంచు మనోజ్.




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్‌పల్లి పట్టణానికి సినీ నటుడు మంచు మనోజ్ రానున్నారని శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డు క్రిస్టల్ వెంచర్ లోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి సెప్టెంబర్ 1న సోమవారం మధ్యాహ్నం హీరో రానున్నారని, గణపతి పూజలో పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో హీరో ప్రత్యేకంగా పాల్గొంటారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా “పొత్తూరి దుర్గారావు” పదవి విరమణ వీడ్కోలు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సర్వీస్ సమయంలో తాము చేసిన సేవలే జ్ఞాపకాలుగా పదిలంగా ఉంటాయని గాజుల రామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లా రెడ్డి పేర్కొన్నారు. దీర్ఘ కాలంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన పొత్తూరి దుర్గారావు ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. సవాలుతో కూడుకున్న పారిశుధ్య విభాగం లో నిబద్ధతతో పనిచేసిన పొత్తూరి దుర్గారావు ను ఈ సందర్భంగా డిసిఅభినందించారు.ఏఎంహెచ్ఓ మమత, విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సెప్టెంబర్ 2వ తేదీన ఎన్నికల తుది ఓటర్ జాబితా.

### - శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఎన్నికల తుది ఓటర్ జాబితా సెప్టెంబర్ 2వ తేదీన వెల్లడించనున్నట్లు శంకరపల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. శంకర్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఓటర్ జాబితా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఈ నెల 30వ తేదీ లోపు ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేయాలని సూచించినట్టు తెలిపారు. తుది జాబితా సెప్టెంబర్ రెండవ తేదీన ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ గోపాలకృష్ణ, మండల పంచాయతీ అధికారి గిరిరాజ్,ఉప తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి ఇతర అధికారులు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుని కలిసిన జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల



**శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**మెదక్ జిల్లా శివ్వంపేట మండలం భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల హైదరాబాద్ లో కలవడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ నన్ను భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు నీవంతు కృషి చేయాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గెలిచి భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు.

## సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి మున్సిపల్ కమిషనర్ తిరుపతి



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో శనివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ తిరుపతి మీడియాతో మాట్లాడుతూ, జిన్నారం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను, భవిష్యత్ ప్రణాళికలను గురించి వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే జిన్నారం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎదైనా సమస్య వున్న దృష్టికి తీసుకురండి తెలియజేశారు.

## స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ యస్.ఎచ్.వి.ఆర్ పై అవగాహన కార్యక్రమం.

### - ఎన్.శంకర్,మండల విద్యాధికారి





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉన్నత,ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల హెచ్.ఎం లకు సెయింట్ ఆంథోనీ హై స్కూల్ లో శనివారం స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ యస్.హెచ్.వి.ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా హెచ్.ఎం లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క పాఠశాల స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ లో నమోదు చేసుకొవాలని సూచించారు.ఇందులో పాఠశాల సమాచారంతో పాటు ఆరు రకాల విభాగాలలో అరవై ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించారు.ఇందులో పాఠశాల సమాచారంతో పాటు ఆరు రకాల విభాగాలు అయినటువంటి వాటర్, టాయిలెట్, హ్యాండ్ వాషింగ్ విత్ సోప్, ఆపరేషన్ అండ్ మెయింటెన్స్, బిహేవియర్ చేంజ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, మిషన్ లైఫ్ ఆక్టివిటీస్ కు సంబంధించి అరవై ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించారు.అనంతరం సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేయాలని తెలియజేశారు.సెప్టెంబర్ 15వ తేదీ లోపల వివరాలు పూర్తిచేసి అన్ని పాఠశాలలు తప్పకుండ సబ్మిట్ చేయాలని తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా నిజాంపూర్ పాఠశాల హెచ్.ఎం రామకృష్ణ, మాలాపహాడ్ పాఠశాల హెచ్.ఎం మహేష్,మండల నోడల్ అధికారి సుధాకర్, కాంప్లెక్స్ హెచ్.ఎంలు వినయ కుమార్ నిజాముద్దీన్,ఎంఆర్పి స్టాఫ్ అక్బర్ రాజేశ్వర్ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల హెచ్.ఎంలు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## బొల్లారం లో మట్టి గణపతికి అధికారులు ఘనంగా పూజలు

### - మట్టి గణపతిని మున్సిపల్ కమిషనర్ కిషన్,సిఐ రవీందర్ రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు



**బొల్లారం,జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పాత కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మట్టి గణపతిని మున్సిపల్ కమిషనర్ కిషన్ సిఐ రవీందర్ రెడ్డిలు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా పారిశుద్ధ్య కార్మికులు పర్యావరణ పరిరక్షణను చాటుతూ మట్టి గణపతిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్వో నర్సింలు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ బిల్ కలెక్టర్లు రఘురాంరెడ్డి ఇంజనీరింగ్ సిబ్బంది ప్రశాంత్ అర్చకుడు పరాస్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా, అంటురోగాలపై చర్చించాలని కోరాం: హరీశ్ రావు



**హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్:**
బీఏసీ సమావేశం నుండి వాకౌట్ చేసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో %దీ=ా% నేత హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ‘15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నడపాలని బీఏసీ సమావేశంలో కోరాం. మొదటి ప్రాధాన్యత కింద రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన ప్రాణ నష్టం, పంట నష్టంపై అసెంబ్లీలో చర్చించాలని కోరాం. రెండో ప్రధానమైన సమస్య యూరియా కొరత గురించి చర్చించాలని కోరాం. అంటురోగాలపై చర్చించాలని కోరాం’ అని తెలిపారు.

## సాకి చెరువు వద్ద నిమజ్జన కొరకు ఏర్పాట్లు



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా లైటింగ్, భారీ విగ్రహాల కోసం క్రేన్, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇచ్చారు. అనంతరం భగత్అల్లీ మసీదులో పిచ్చి మొక్కలు తొలగించాలంటూ ఎంటమాలజీ అధికారిని ఆదేశించారు.

## అతి విశ్వాసంతోనే వరదల్లో చిక్కుకున్నారు కామారెడ్డి ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**కామారెడ్డి :** వరదలపై కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసంతోనే ప్రజలు వరదల్లో చిక్కుకున్నారని అన్నారు. విపత్తుల సమయంలో ప్రభుత్వం, నేతలు ఏమీ చేయలేరని.. ప్రజలే అప్రమత్తంగా ఉండాలని వ్యాఖ్యానించారు.వరద తక్కువగా ఉన్నప్పుడు బయటికి వస్తే బాగుండేదని ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి తెలిపారు. ప్రజాతప్పిదం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. ఆక్రమణలు కూడా ఇందుకు కారణమే అని చెప్పారు. అధికారులు, ఎమ్మెల్యే కనబడటం లేదని.. ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. ఓటు వేసినందుకు ముడ్డి కడగాలంటే కుదరదని ఘాటుగా విమర్శించారు.వరదల్లో అన్ని ప్రాంతాల్లో పర్యటించానని.. కానీ ఫొటోలకు పోజులు ఇవ్వలేదని వెంకటరమణ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో మూడు గంటల్లో కుండపోత వర్షం కురిసిందని, జల విలయం సంభవించిందని చెప్పారు. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో కామారెడ్డి చుట్టుపక్కల చెరువులు అలుగు పారాయని, కట్టలు తెగిపోయాయని అన్నారు. ఊహించని నష్టం వాటిల్లిందని తెలిపారు. వర్షాల్లో అధికారులతో కష్టపడి పనిచేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ కొంతమంది సోషల్‌మీడియాలో ఘోరమైన కామెంట్లు పెడుతున్నారని మండిపడ్డారు. విపత్కర పరిస్థితుల్లో బాధ్యతాయుతంగా ఉండాలి తప్ప.. ఇలాంటి పిచ్చి కామెంట్లు పెట్టడం సరికాదని హితవు పలికారు. వరదల్లో నేను ఏం చేశానో బాధితులకు తెలుసని వ్యాఖ్యానించారు.

# యూరియా కోసం ధర్నా బీఆర్ఎస్ నేతలు అరెస్ట్

హైదరాబాద్ : రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలంటూ వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయా పోలీసు స్టేషన్లకు వారిని తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అంతకుముందు వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వినతిపత్రం అందించారు. యూరియా కొరత తీర్చాలని, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతలు సూచించారు. మేం రాజకీయాలు చేయడం లేదు.. రైతుల తరపున మాట్లాడుతున్నాం అని కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. "గణపతి బప్పా మోరియా %-% కావాలయ్యా యూరియా" అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. "రేవంత్ దోషం %-% రైతన్నకు మోసం" అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్



ఎమ్మెల్యేలు. శాసనసభ వాయిదా అనంతరం నేరుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి బీఆర్ఎస్ నేతలు పాదయాత్రగా వెళ్లారు. యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం కార్యాలయం బయటకు వచ్చి.. అక్కడే నిరసనకు దిగారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ఇక్కడ్నుంచి కదలబోమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఇక కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించే సమయంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడారు. ఏ రాష్ట్రాల్లోనూ యూరియా సమస్య లేదు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత. కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేశాం. బీజేపీ, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకుని తప్పించుకుంటున్నారు. యూరియా పంపిణీ చేతగాకపోతే తప్పుకోవాలి. యూరియా ఎప్పటిలోపు పంపిణీ చేస్తారో చెప్పకపోతే ఇక్కడ నుంచి కదలం. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ తీసుకొని చెబితేనే ఇక్కడ్నుంచి బయటకు వెళ్తాం. మేం రాజకీయాల కోసం రాలేదు.. రైతుల కోసం వచ్చాం. హరీశ్‌రావుయూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారు. రైతులపై దాడి దృశ్యాలు సోషల్ మీడియాలో వచ్చాయి. యూరియాపై సీఎం ఒక్కరోజైనా సమీక్ష చేశారా..? మేం పార్టీ తరపున ఎక్కడా ఆందోళన చేయలేదు.. ప్రజలే ఆందోళన చేస్తున్నారు. ప్రజల ఆందోళనలను చూసైనా ప్రభుత్వం అప్రమత్తమై ఉండాల్సింది.

# రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజాపాలన రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు



హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యూరియా అడిగినందుకు రైతు చెంప ఛెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఈ ముఖ్యమంత్రికి తెలిసిన విద్యలు రెండే.. మూటలు మోయడం.. మాటలు మార్చడం అని హరీశ్‌రావు విమర్శించారు. యూరియా విషయంలో మొదటి నుంచి ఇప్పటిదాకా ఏం చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరతే లేదన్నారు.. ఏఐతో ఫేక్ ఫోటోలతో ప్రచారం అన్నారు. రాష్ట్రంలో రైతుల క్యూలైన్లే లేవన్నారు. తరువాత.. క్యూలో ఉన్నవాళు రైతులే కాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే లైన్‌లో నిల్చున్నారన్నారు. చివరికి యూరియా కొరత నిజమేనని ఒప్పుకున్నారు కానీ కారణం మాది కాదు కేంద్రంలోని బీజేపీదన్నారు. రష్యా ఉక్రెయిన్ వార్ వల్లే ఈ సంక్షోభం అన్నారు. యుద్ధం వల్ల కాదు.. కాంగ్రెస్ సిద్ధంగా లేకపోవడం వల్ల యూరియా సంక్షోభం అని రైతులకు అర్థమైపోయింది. రైతులపై చేయి చేసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా చేయడంలో విఫలమైన ఈ సర్కారు యావత్ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మాగంటి గోపీనాథ్ క్రమశిక్షణ కలిగిన నాయకుడు : కేపీ వివేకానంద

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రాజకీయాల్లో అరుదైన నాయకుడు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. అసెంబ్లీలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. మాగంటి గోపీనాథ్ మన మధ్య లేకపోవడం చాలా బాధకరం. వారు, నేను ఒకేసారి 2014లో ఈ సభలోకి అడుగుపెట్టాం. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఈ సభలో వారితో కలిసి పని చేశాం. వారు చాలా మృదుస్వభావి. వివాదాలకు దూరంగా ఉండేవారు. 35 ఏండ్ల క్రితం మాగంటి గోపీనాథ్ నాకు పరిచయం. మా కుటుంబం, మా తండ్రి టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్నారు. అప్పట్నుంచి గోపీనాథ్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. గోపీనాథ్ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి నమ్మకంగా పని చేసేవారు. పార్టీ నాయకుడికి విధేయుడిగా ఉన్నారు. ఎన్టీఆర్, కేసీఆర్‌కు నమ్మకంగా పని చేశారు. ఒక రాజకీయ నాయకుడికి నిబద్ధతతో పని చేయడం, ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పడరుచుకోవడం ముఖ్యం. కానీ ఈ రెండు లక్షణాలు చాలా



మంది నాయకులకు ఉండవు. ఈ రెండు లక్షణాలు కొందరిలోనే ఉంటాయి.. అలాంటి అరుదైన వ్యక్తుల్లో గోపీనాథ్ ఒకరు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎన్టీఆర్‌తో అంటిపెట్టుకుని ఉన్న నాయకుల్లో గోపీ ఒకరు. అధికారం కోల్పోయిన తర్వాత ఎన్టీఆర్ నాచారం స్టూడియోలో ఉండేవారు. చాలా తక్కువ మంది అక్కడికి వెళ్లేవారు. గోపీతో పాటు కొంత మంది ఎన్టీఆర్ దగ్గరకు వెళ్లేవారు. ఆ రోజుల్లో కలిసి ఉన్న వ్యక్తులం, ఆలోచనలు పంచుకున్న వ్యక్తులం. అధికారం కోల్పోయిన తర్వాత కూడా బీఆర్ఎస్ పార్టీకి నిబద్ధతగా పని చేశారు. ఆ విధంగానే జూబ్లీహిల్స్ ప్రజలతో సత్సంబంధాలు నెలకొ ల్పారు. మూడుసార్లు గెలవడం అంటే అంత ఈజీ కాదు. ప్రజా నాయకుడిగా నిలదొక్కుకున్నారు. ఆయన చిరస్మరణీయుడు. ఆయన లేని లోటును నియోజకవర్గ ప్రజలకు తీర్చే విధంగా పార్టీ అండగా ఉంటుంది. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం పరుస్తున్నాం అని వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

# గాలి మోటార్ల మీద తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్న సీఎం: బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డివిమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

# మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్. శాసనసభలో కేటీఆర్

హైదరాబాద్ : జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్



కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పట్నుంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనా థ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారం భించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో ప్రత్యేకత సంపాదించుకు బతుకమ్మ పండు గకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజ కవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్బీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహిం చారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు. గోపీనాథ్ కుటుం బానికి మారీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్



హైదరాబాద్ : తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను నిర్ణయించింది. వీరిద్దరి పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ.. సంబంధిత ఫైలును గవర్నర్‌కు ప్రభుత్వం పంపింది. అయితే అజారుద్దీన్ పేరును ప్రభుత్వం అనూహ్యంగా తెరపైకి తీసుకొచ్చింది. గతంలో సిఫారసు చేసిన అమేర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు చోటు లభించింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు అజారుద్దీన్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో.. ఆయనను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. కాంగ్రెస్ తరపున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో ఎవర్నీ నిలబెడుతారనే అంశంపై జోరుగా చర్చ కొనసాగుతోంది.

# అసెంబ్లీ ప్రారంభం కాబట్టి వచ్చా మళ్లీ రాను

హైదరాబాద్ : మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సభ ప్రారంభం కాబట్టి అసెంబ్లీకి వచ్చానని. మళ్లీ రాను రానని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి హైదరాబాద్‌కు వచ్చిన ఆయన.. గన్‌పార్క్ వద్దకు చేరుకుని అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు వరద కష్టాల్లో ఉన్నారని.. వారికి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమై ందని తెలిపారు. వరద సమయంలో మనం ఉండాల్సింది ప్రజల్లో కానీ అసెంబ్లీలో కాదని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో ప్రజల్లో ఉండి, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. కామారెడ్డి ప్రాంతంలో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్



రెడ్డి తెలిపారు. తన అనుచరులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి వారికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అందువల్లే తాను అసెంబ్లీకి మళ్లీ రానని వివరించారు. ఇక మంత్రి పదవిపైనా రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరికైనా సరే పదవి శాశ్వతం కాదని అన్నారు. మంచి వ్యక్తిత్వం, సేవ చేయాలనే గుణమే శాశ్వతమని పేర్కొన్నారు. సేవాగుణం చచ్చేవరకూ ఉంటుందని.. కానీ పదవి మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా కాకుండా ఒక వ్యక్తిగా సహాయం చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వమే అన్నీ చేయాలని అనుకుంటే సాధ్యం కాదు కదా అంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు అసెంబ్లీ వద్ద కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు బల ప్రదర్శనకు దిగారు. తమ నాయకుడికి మంత్రి పదవి ఇవ్వాలంటూ నిరసనకు దిగారు.

# కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు : రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, ఆగస్టు 30 : కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ తెలిపారు. శనివారం పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను పక్కనపెట్టి, కాంగ్రెస్ ఏజెంట్లకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు చెప్పారు. లింగాల - అన్నారం రోడ్డు నిర్మించాలన్నారు. మండల పరిధిలో చీదెళ్ల గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు అందివ్వాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతు చేపట్టాలన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో వార్డుల విభజన జరిపి ఎన్నికలు నిర్వహించాలన్నారు. రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి రణపంగ బుచ్చిరాములు, మాజీ ఉప సర్పంచ్ మామిడి భిక్షం గౌడ్. మాజీ వార్డు మెంబర్ రణపంగ పుల్లయ్య, లోడంగి మధు, రణపంగ అనిల్, నవనీత. సైదులు. సురేశ్ పాల్గొన్నారు.

# మీ కపట నాటకాలు ఆపండి బీఆర్ఎస్ నేతలపై మంత్రి తుమ్మల ధ్వజం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు



తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు ఎందుకని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మీకు తెలియదా, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై మీ శాపనార్థాలు ఏంటి? అని నిలదీశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణకు యూరియా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# కుట్ర వెనకున్నది ఎవరు



**నెల్లూరు, ఆగస్టు 30:** ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందుతోంది.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు. వారంతా పాత నేరస్థులు అని నిర్ధారించారు. గతంలో పలు నేరాలకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. జగదీశ్ ఇటీవల అరెస్ట్ అయ్యి, గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడు. మిగిలిన నలుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న అంశం, కుట్ర వెనుక ఎవరున్నారనే వాటిపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ వీడియో వైరల్ అవడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. హోంమంత్రి అనిత వెంటనే ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఫోన్ చేశారు. ప్రభుత్వం మొత్తం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కోటంరెడ్డి అనుచరులు, టీడీపీ శ్రేణులు ఆయన కార్యాలయం వద్దకి ఒక్కొక్కరిగా చేరుకుంటున్నారు.

# జగన్ ఇల్లు కట్టుకుంటే ప్యాలెస్ అదే చంద్రబాబు కడితే పూరిల్లు

**అమరావతి :** రుషికొండ భవనాలను వాడుకునేందుకు సీఎం, డిప్యూటీ సీఎం, షాడో సీఎం పోటీ పడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, షాడో సీఎం లోకేశ్ విశాఖ పర్యటనకు వచ్చి కీలకమైన వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడకపోగా.. చులకనగా మాట్లాడారని మండిపడ్డారు. రాష్ట్రంలో సున్నితమైన పరిస్థితులు ఉన్నప్పుడు.. జగన్‌ను బూచిలా చూపించడం కూటమి నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రుషికొండ కూటమి నాయకులకు టూరిస్ట్ డెస్టినేషన్‌గా మారిందని గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. వైజగ్ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అయితే.. సీఎం నివాసం కోసం టూరిజం రిసార్ట్ నిర్మాణం జరిగిందని వివరించారు. కానీ అది ఎన్నికల్లో గెలవడం నుంచి ఇప్పటిదాకా కూటమి నేతలు ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. రుషికొండ భవనాలను ఎవరు వాడుకోవాలనే దానిప చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మధ్య పోటీ నెలకొందని తెలిపారు. చంద్రబాబు హైదరాబాద్‌లో రూ.200 కోట్లతో పెద్ద భవనం కడితే అది పూరి గుడిసె, అమరావతిలో ఐదు ఎకరాల్లో కడితే అది స్కీమ్ ఇల్లు.. వైఎస్ జగన్ తాడేపల్లిలో ఇల్లు కట్టుకుంటే మాత్రం అది ప్యాలెస్ అని మండిపడ్డారు.రుషికొండ భవనాలపై ఎన్నికల ముందు కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. తాజాగా ఈ భవనాల మీద అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం జీవోలో రిసార్ట్ అని పేర్కొన్నారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రుషికొండ భవనాలను రిసార్ట్ అని పేర్కొనడాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. అది జగన్ మోహన్ రెడ్డి ప్యాలెస్ అని తప్పుడు ప్రచారం చేయడానికి రుషికొండను వాడుకున్నారని దీనితో



స్పష్టమవుతుందని తెలిపారు. అది జగన్ ప్యాలెస్ అనేది నిజమైతే, ఆ విషయాన్ని జీవోలో ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయ డానికి రుషికొండలో పవన్ కల్యాణ్ డ్రామాకు తెరలేపారని విమర్శించారు.అమరావతిలో రూ.5వేల కోట్లు పెట్టి తాత్కాలిక భవనాలు కట్టిన చరిత్ర టీడీపీది అని గుడివాడ అమర్‌నాథ్ సెటైర్లు వేశారు. పవన్ కల్యాణ్ పర్యటనకు వెళ్లినప్పుడు పీఓపీ స్లాబ్ కూలినట్లుగా ఉన్న ఫొటోలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫొటోలు చూస్తుంటే అది పడిపోయినట్లుగా లేదని.. కట్ చేసినట్లుగా స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. రుషి కొండ తరహాలోనే అమరావతిలో కూడా పవన్ కల్యాణ్ ఫొటో షూట్ పెడితే అసలు బండారం బయటపడుతుందని వ్యాఖ్యా నించారు. చంద్రబాబు కట్టిన తాత్కాలిక సచివాలయం చిన్నపాటి వర్షానికే కారిపోతుందని తెలిపారు. చదరపు అంగుళానికి రూ.13వేలు పెట్టి కట్టారని.. వాటి దుస్థితి చూడాలని పవన్‌కు సూచించారు. ఏ రోజైనా పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ అమరావతి సచివాలయానికి వెళ్లారా అని ప్రశ్నించారు.

# సివిల్ సర్జిన్ స్పెషలిస్టులకు ప్రమోషన్ ఇస్తూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు



**అమరావతి, ఆగస్టు 30 :** 2024 - 25 ప్యానల్ ఇయర్‌కు సంబంధించి సివిల్ సర్జిన్ స్పెషలిస్టులకు ప్రమోషన్ ఇస్తూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో.. ప్రస్తుతం నెల్లూరు జిల్లా రాపూర్ సీహెచ్ సీ లో పనిచేస్తున్న డాక్టర్ వి సరస్వతిని నరసాపురం పశ్చిమ గోదావరి జిల్లా ఏహెచ్ కు బదిలీ చేశారు.డాక్టర్ ఎం ఉషాబాలను ఎంసిహెచ్ ఒంగోలు నుంచి, ఏహెచ్ కావలి నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు.డాక్టర్ ఎన్ శైలజను ఏహెచ్ ధర్మవరం అనంతపురం నుంచి, ఏహెచ్ ఎమ్మిగనూరు కర్నూలు జిల్లాకు బదిలీ చేశారు.డాక్టర్ ఎన్ వనజ కుమారిని సిహెచ్‌సి ఏళేశ్వరం ఈస్ట్ గోదావరి నుంచి, ఏహెచ్ రంపచోడవరంకు బదిలీ చేశారు.ఆర్డర్ అందుకున్న పదిహేను రోజుల్లోగా ఆయా స్థానాల్లో జాయిన్ కావాలని ఆదేశిస్తు ఉత్తర్వులు జారీ చేశారు వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంపి కృష్ణబాబు.అటు, ఢిల్లీలో ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్న లవ్ అగర్వాల్‌ను మినిస్టరీ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అడిషనల్ సెక్రటరీగా నియమించడంతో ఆయన్ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.సివిల్‌సప్లైస్ కమిషనర్ సౌరభ్ గౌర్‌కు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ మేరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు హ్యాపీగా ఉంది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

**విశాఖపట్నం:** తనకు 21 ఏండ్లు ఉన్నప్పుడే రాజకీయ ఆలోచనలు మొదలు పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు. అప్పుడే కమ్యూనిజం చదివానని పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సేనతో సేనాని కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలతో శనివారం నాడు పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికలో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీలయ్యానని సంచలన వ్యాఖ్యలు చేశారు.2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని ముందే తెలుసని పవన్ కల్యాణ్ తెలిపారు. కష్టాలు ఎలా ఉంటాయో భగవంతుడు తనకు చూపించాడని అన్నారు. ఓడిపోయిన తర్వాత మిగతావారిని ట్రాక్‌లో పెట్టేందుకు చాలా కష్టపడ్డానని చెప్పారు. అవమానాలు పడేవాడు, ఆశలు గుండెనిండా నింపుకున్న వాడు ముందుకు వెళ్లలేడని.. ఆశయాలు ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని ముందే గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారని అన్నారు. గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. తాను మాటలు పోగేసుకుంటున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. చూడ్డానికి నేను



మీకు దూరంగా ఉన్నా.. కష్టాలు ఎలా ఉంటాయో భగవంతుడు తనకు చూపించాడని అన్నారు. ఓడిపోయిన తర్వాత మిగతావారిని ట్రాక్‌లో పెట్టేందుకు చాలా కష్టపడ్డానని చెప్పారు. జనసేన పార్టీలో భావజాలం మన అందర్నీ దగ్గర చేసిందని జనసైనికులు, వీరమహిళలతో పవన్ కల్యాణ్ అన్నారు.పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నాజనం కోసం జనసేన నిరంతరం నిలబడుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. వచ్చే ఆవిర్భావ సభ నాటికి సంస్థాగత సైన్యం సిద్ధమవుతుందని పేర్కొన్నారు. పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నానని వెల్లడించారు. సినిమాల వల్లే తాను ఇంతమందికి చేరువయ్యాయని చెప్పారు. అక్టోబర్ నుంచి పార్టీ కేడర్‌తో సమావేశమవుతానని తెలిపారు. తనకు కులం, మతంతో సంబంధం లేదని వ్యాఖ్యానించారు.

# తిరుమలలో త్వరలో మరో భవనం అందుబాటులోకి 2500 మంది భక్తులకు ఈజీగా వసతి



**తిరుమల, ఆగస్టు 30:** తిరుమలలో నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శనివారం పరిశీలించారు. భవనంలోని హాళ్లు, కళ్యాణ కట్ట, మరుగుదొడ్లు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ అధికారులు అద్భుతంగా ఈ సముదాయాన్ని నిర్మించారని అభినందించారు. 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బోర్డు ఆమోదం తెలిపిన ఈ ప్రాజెక్టు ద్వారా తిరుమలలో యాత్రికుల వసతి సమస్యకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో 45 వేలమందికి మాత్రమే వసతి సౌకర్యాలు ఉన్నాయని, కొత్తగా నిర్మించిన పీఏసీ%-%5లో 2,500 మంది యాత్రికులు సులభంగా వసతి పొందగలరని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పీఏసీ భవనంలో అనేక ఆధునిక మార్పులు చేశామని పేర్కొన్నారు. 2,500 మందికి వసతి సౌకర్యం కల్పించినప్పటికీ, అవసరమైతే మరో 1,000 మంది యాత్రికులను కూడా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా మిల్క్ ఫీడింగ్ గది ఏర్పాటు చేశామని చెప్పారు. ఒకేసారి 1,400 మంది అన్నప్రసాదాలు స్వీకరించే విధంగా విస్తృతమైన అన్నప్రసాదాల హాలును ఏర్పాటు చేశారు. ప్రథమ చికిత్స కేంద్రం, కళ్యాణకట్ట, అన్న ప్రసాద వితరణ కేంద్రం, తదితర అన్ని అవసరమైన సదుపాయాలను ఈ భవనంలో కల్పించామని తెలియజేశారు.

# పరిటాల రవికి మరణం లేదు

## - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి(అనంతపురం):** మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు మరణం లేదని, ఆయన ఆశయాలను పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ ముందుకు తీసుకువెళుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పరిటాల రవీంద్ర అందరి గుండెల్లో బతికే ఉన్నారని అన్నారు. రామగిరిలోని టీడీపీ కార్యాలయ ఆవరణలో పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను శుక్రవారం ఆమె ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి వేలాది మంది అభిమానులు తరలివచ్చారు. ముందుగా మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిటాల రవి ఆశయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో మంది అన్నదాతలకు అండగా నిలిచారని, పేదింటి ఆడబిడ్డలకు పెళ్లిళు చేశారని, రక్తదానం చేయించారని అన్నారు. ఆయన గురించి కొందరు విమర్శలు చేయడం వారి కుసంస్కారానికి నిదర్శనమని అన్నారు.కట్టె కాలేవరకూ ఇక్కడే.పరిటాల రవికి దేవుడిచ్చిన తండ్రి ఎన్టీఆర్ అని పరిటాలశ్రీరామ్ అన్నారు. పరిటాల రవీంద్రను కొండపల్లి సీతారామయ్య, ఎన్టీఆర్ ముందుండి నడిపించారని అన్నారు. ఆయన కుమారుడిగా పుట్టడం గర్వంగా ఉందని అన్నారు. తమ కట్టె కాలేవరకు టీడీపీలోనే పనిచేస్తామని, సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌ల కోసం నిలబడతామని అన్నారు. తండ్రి ప్రేమ తనకు చిన్నతనంలోనే దూరమైందని,



కానీ వేలాది మంది అభిమానులను తమ కుటుంబానికి ఆయన అందించారని అన్నారు. తమను ముందుండి నడిపిస్తున్న అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. పరిటాల రవి పిలుపు ఇచ్చిన రక్తదానం నేటికి నిర్విరామంగా కొనసాగు తోందని అన్నారు. రక్తదాన శిబిరంపరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్టు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రుల సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వెయ్యి మందికి పైగా అభిమానులు రక్తదానం చేశారు. రక్త దాతలను పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ, జ్ఞాన, తేజస్విని పలకరించి, జ్ఞాపికలను అందజేశారు. బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహి ంచారు. 980 మందికి వివిధ రకాల పరీక్షలు , మందులు, కంటి అద్దాలను ఉచితంగా పంపిణీచేశారు.

# ఇకపై దర్జాగా ఇంట్లో కూర్చుని ఆన్‌లైన్‌లోనే చాలా సింపుల్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలకు సూపర్ న్యూస్ చెప్పింది. వారి కోసం ప్రభుత్వం కొత్తగా 'జీవనోపాధుల ప్రోత్సాహక విధానం' తీసుకొచ్చింది. డ్వాక్రా మహిళలు బ్యాంకు రుణం సులువుగా వస్తుంది.. అలాగే స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకోవడానికి కావలసిన అనుమతులు కూడా సులభం అవుతాయి. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తే చాలు. కార్యాలయాల చుట్టూ తిరగకుండానే రుణం పొందవచ్చు. రాష్ట్రంలో 2.74 లక్షల స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. వారిలో చాలా మంది ఇప్పటికే రుణాలు తీసుకొని ఉపాధి యూనిట్లు మొదలుపెట్టారు. మిగిలిన సభ్యులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఉపాధి పొందేలా ఈ కొత్త విధానం సహాయపడుతుంది.డ్వాక్రా మహిళలు మెప్మా పోర్టల్ ద్వారా 50 రకాల స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. మెప్మా పోర్టల్‌లో 'ఎల్‌హెచ్‌పీ సెల్'పై క్లిక్ చేసి బ్యాంకు రుణం కోసం పోర్టల్‌లోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.. వివరాలు అప్‌లోడ్ చేయాలి. అప్పుడు రుణం కోసం ప్రాసెస్ మొదలవుతుంది. స్థానికంగా మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ (కార్పొరేష్)లోని మెప్మా అధికారులు సహాయం చేస్తారు. యూనిట్ ఏర్పాటుకు కావలసిన పెట్టుబడి, నెలవారీ ఆదాయం, అర్హతలు పోర్టల్‌లో ఉంటాయి. బ్యాంకు రుణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మెప్మా రిసోర్స్ పర్సన్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు దరఖాస్తుల పరిశీలించి అర్హతలు చూస్తారు. యూనిట్ ద్వారా ఆశించిన ఆదాయం వస్తుందో లేదో చూస్తారు. ఇలా ప్రతి మెప్మా పోర్టల్‌లో 'ఎల్‌హెచ్‌పీ సెల్'పై క్లిక్ చేసి బ్యాంకు రుణం కోసం పోర్టల్‌లోనే ఆన్‌లైన్‌లో యూనిట్ ఏర్పాటుకు ఎంత పెట్టుబడి కావాలో తెలుసుకోవచ్చు. నెలకి ఎంత ఆదాయం వస్తుందో కూడా తెలుసుకోవచ్చు. ఆ యూనిట్ పెట్టడానికి ఏ అర్హతలు కావాలో కూడా తెలుసుకోవచ్చు. మెప్మా ద్వారా డ్వాక్రా మహిళలు బ్యాంకు రుణాలు పొందడం సులభం. మెప్మా పోర్టల్‌లో 'ఎల్‌హెచ్‌పీ సెల్'పై క్లిక్ చేసి బ్యాంకు రుణం కోసం పోర్టల్‌లోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తుదారులు అర్హులని తేలిన తర్వాత వారి వివరాలను అప్‌లోడ్ చేస్తారు. మెప్మా లోన్ ఛార్జ్, ప్రమోషన్ మాడ్యూల్ ద్వారా ఆన్‌లైన్‌లో బ్యాంకులకు పంపిస్తారు. బ్యాంకులు పరిశీలించి రూ.50 వేల నుండి రూ.2 లక్షల వరకు రుణం ఇస్తాయి. ఒక యూనిట్‌ను ఏడాది పాటు అధికారులు పర్యవేక్షిస్తారు. యూనిట్ సరిగ్గా నడుస్తుందా, లోన్ డబ్బులు సక్రమంగా కడుతున్నారా వంటి విషయాలను గమనిస్తారు. వ్యాపారం బాగా చేయడానికి సలహాలు ఇస్తారు.

# ఎన్ని వీడియోలైనా పెట్టుకోండి భయం మా రక్తంలోనే లేదు: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు:** మీడియా, సోషల్ మీడియాల్లో తన హత్య కుట్రకు సంబంధించిన ఓ వీడియో సెన్సేషన్ కావడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. శుక్రవారం సాయంత్రం ఓ ఛానల్లో ప్రసారమైన వీడియో చూసి మొదట షాక్ కి గురయ్యానని అన్నారు. ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో కొందరు రౌడీషీటర్లు ఈ ఏడాది జులై 1న ఈ సంభాషణ జరిపినట్లు తెలిసిందని.. ఒకరేమో రూరల్ ఎమ్మెల్యేని లేపేస్తే డబ్బే డబ్బని, మరొకరేమో చంపేద్దామని, ఇంకొకరేమో రేపు మాట్లాడుకుందామని డిస్కషన్లు చేయడంపై విస్మయం వ్యక్తం చేశారు. మూడు రోజుల ముందే తన దృష్టిలోకి వచ్చిందని జిల్లా ఎస్పీ చెప్పారని.. కానీ, కనీస జాగ్రత్త చర్యలు తీసుకోమని సూచించలేదని తెలిపారు.ఎవరికీ భయపడం.ఒక పక్క ఈ వీడియో అన్ని న్యూస్ ఛానల్స్‌లో వస్తుంటే.. మరోపక్క గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టుగా.. వైసీపీ మీడియా, రోత పత్రిక దుర్మార్గంగా అబద్దాలు సృష్టించారని కోటంరెడ్డి అన్నారు. రాజకీయాల కోసం సొంత కుటుంబ సభ్యులని చంపిన చరిత్ర మాది కాదుని.. ఆస్తి కోసం కుటుంబ సభ్యులనే ద్వేషించే సంస్కృతి మాకు లేదని స్పష్టం చేశారు. విద్యార్థి నాయకుడిగా రౌడీమూకలని తరిమి తరిమి కొట్టానని.. నన్ను దిక్కరిస్తే అణిచివేస్తానని హూంకరించినా, ఫీంకరించినా బెదిరే ప్రసక్తే లేదన్నారు.16 నెలల ముందే జగన్‌ని ధిక్కరించానని.. నన్ను, నా



కుటుంబ సభ్యులని బెదిరించినప్పుడే భయపడలేదని గుర్తుచేశారు. ఎవ్వరికీ భయపడం.. నాకోసం నడిచే వారి కోసం కొండలనైనా, బండలనైనా ఎదుర్కొని తీరతానని వెల్లడించారు.వైసీపీ మీడియా గత కొంత కాలంగా నాపై విషం చిమ్ముతుంది. దానిని బట్టి కుట్ర వెనుక ఎవరున్నారో అర్థం చేసుకోవచ్చు. పదమూడు నెలల కిందట మూడవసారి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఎవరినైనా ఇబ్బంది పెట్టానా? నన్ను ఎందుకు కెలుకుతున్నారు? భయం... నా రక్తంలోనే లేదు. ఇలాంటి రౌడీలు, గూండాలని, బెదిరింపులు చాలా చూశా. భయపెడితే భయపడే వ్యక్తిని కాదు. ఎవరైనా భయపెట్టాలని చూస్తే, ఆ ప్రయత్నం పూర్తికాక ముందే భయమేమిటో చూపి స్తారు. ఇక పోలీసులూ ఎక్కడా వైఫల్యం చెందలేదు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు. పోలీసులు కచ్చితంగా పనిచేస్తున్నారు కాబట్టే వీడియో బయట కొచ్చింది. ఒకరు ఇప్పటికే ఓ కేసులో అరెస్ట్ అయ్యారు.

# తొందరలోనే తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అనంతపురం జిల్లా:** తాడిపత్రికి వెళ్లేందుకు వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి సుప్రీంకోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్న నేపథ్యంలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రపతి అనుమతి ఇచ్చినా సరే టీడీపీ నాయకుడు పొట్టి రవిని తాడిపత్రిలోకి రానివ్వలేదని ఆయన గుర్తుచేశారు. అయినా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రాకుండా అడ్డుకుంటున్నది తాను కాదని.. ఆయన వల్ల నష్టపోయిన బాధితులే అని వ్యాఖ్యానించారు.అధికారం అడ్డంపెట్టుకుని కేతిరెడ్డి పెద్దారెడ్డి చాలా అక్రమాలు, దౌర్జన్యాలు చేశారని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మహిళలు అని కూడా చూడకుండా టీడీపీ మహిళా కౌన్సిలర్లను పరిగెత్తించిన కొట్టిన ఘనత పెద్దారెడ్డిది అని విమర్శించారు. వైసీపీ హయాంలో పోలీసుల అండతో చాలామంది టీడీపీ కార్యకర్తలపై పీడీ యాక్ట్ కింద



కేసులు నమోదు చేసి, జిల్లా బహిష్కరణ చేశారని మండిపడ్డారు. తాడిపత్రిలో రాజకీయాలు చేయడానికి పెద్దారెడ్డి కుటుంబానికి అర్హత లేదని అన్నారు.త్వరలోనే తాడిపత్రికి వెళ్తా తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు నిన్న అనుమతినిచ్చింది. ఆయన తాడిపత్రికి వెళ్లకుండా ఎవరూ ఆపలేరని స్పష్టం చేసిన ధర్మాసనం.. అవసరమైతే ప్రైవేటు సెక్యూరిటీ పెట్టుకోవాలని సూచించింది. కేతిరెడ్డికి అవసరమైన సెక్యూరిటీ ఇవ్వాలని పోలీసులకు ఆదేశించింది. ఈ క్రమంలో కేతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తొందరలోనే తాడిపత్రికి వెళ్తానని తెలిపారు. సుప్రీంకోర్టు కాపీలను ఎస్పీకి అందజేస్తానని చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు పోలీసులకు సహకరిస్తానని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌లో 50 ఆయుధాలు కూడా వాడలేదు



**పహల్గాం :** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మే 7వ తేదీన విరుచుకుపడింది. ఈ ఆపరేషన్‌లో దాయాదికి భారీ నష్టం వాటిల్లింది. భారత్ చేపట్టిన దాడులకు పాక్ కాళ్లబేరానికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆ ఆపరేషన్‌కు సంబంధించిన కీలక విషయాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ తాజాగా పంచుకున్నారు. ఈ ఆపరేషన్‌లో 50 కంటే తక్కువ ఆయుధాలనే వినియోగించినట్లు చెప్పారు.ఓ జాతీయ మీడియా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 'పాక్‌తో ఘర్షణలు ఆపేందుకు ఐఏఎఫ్ చాలా తక్కువ ఆయుధాలనే వినియోగించింది. ఈ ఆపరేషన్‌లో 50 కంటే తక్కువ ఆయుధాలతోనే పాక్‌తో ఘర్షణలను ఆపగలిగాం. మన బలగాలు నియంత్రణ రేఖ వెంట అత్యంత కచ్చితత్వంతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని లక్ష్యాలను ఛేదించాయి. ఈ దాడులకు తట్టుకోలేక పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. మే 10న పాకిస్థాన్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చింది. యుద్ధాన్ని ప్రారంభించడం చాలా సులభం. కానీ దాన్ని ముగించడం అంత సులువైన పని కాదు. అందుకే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా మన బలగాలను సంసిద్ధంగా ఉంచాం' అని ఆయన చెప్పుకొచ్చారు.

# లాల్‌బాగ్చా రాజాను దర్శించుకున్న అమిత్ షా



**ముంబై :** దేశ వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబై లో ఈ వేడుకలు ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. తాజాగా ముంబై నగరంలోని ఫేమస్ లాల్ బాగ్చా రాజా ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా దర్శించుకున్నారు. లాల్ బాగ్చా మార్కెట్‌లో కొలువుదీరిన ఈ భారీ గణనాథుడిని షా తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముంబైలో గణేశ్ చతుర్థి అంటే ముందుగా గుర్తొచ్చేది 'లాల్‌బాగ్చా రాజా' గణనాథుడు. హైదరాబాద్‌లో ఖైరతాబాద్ మహా గణపతి ఎంత ఫేమస్సో ముంబై వాసులకు ఈ గణనాథుడు అంత ఫేమస్. 1934 నుంచి లాల్‌బాగ్చా మార్కెట్‌లో కొలువుదీరే ఈ గణనాథుడి వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. సినీ సెలబ్రిటీల నుంచి నాయకుల వరకూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ గణనాథుడిని దర్శించుకుంటుంటారు.

# మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ:** మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తాజాగా మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కోసం రాజస్థాన్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి దరఖాస్తు చేసుకున్నారు. ధన్‌ఖడ్ 1993 నుంచి 1998 వరకూ కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు.పదవీ కాలం కంటే ముందుగానే ఆరోగ్య కారణాల రీత్యా ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్నట్టు రాజస్థాన్ అసెంబ్లీ సెక్రటేరియట్ ధ్రువీకరించింది. ఈ దరఖాస్తును ఆమోదించే ప్రక్రియ మొదలైనట్టు తెలుస్తోంది.సుదీర్ఘ రాజకీయ ప్రయాణంజగదీప్ ధన్‌ఖడ్ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం సాగించారు. జనతాదళ్ టిక్కెట్టుపై 1989లో ఝుంఝును లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు. అప్పటి ప్రధానమంత్రి చంద్రశేఖర్ ప్రభుత్వంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 1993లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కిషన్‌గఢ్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 నుంచి 2019 వరకూ పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా పనిచేశారు. 2022 నుంచి 2025 వరకూ ఉపరాష్ట్రపతి బాధ్యతలు నిర్వహించారు.పెన్షన్ స్కీమ్రాజస్థాన్ ప్రభుత్వ పెన్షన్ స్కీమ్ ప్రకారం, మాజీ ఎమ్మెల్యేలకు వారి పదవీకాలం ఆధారంగా పెన్షన్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. ధన్‌ఖడ్‌కు రూ.42,000 వరకూ నెలవారీ పెన్షన్ రావచ్చని తెలుస్తోంది. అదనంగా ఉచిత వైద్య సౌకర్యం, ప్రయాణ అలవెన్సులు, అసెంబ్లీ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తారు. ఇతర అడ్మినిస్ట్రేటివ్ సౌకర్యాలు కూడా ఉంటాయి.

# ఎన్నికల్లో గెలవలేం- ప్రజల హృదయాలను గెలుచుకుంటేనే ఏదైనా: మాజీ కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ:** బీజేపీ, ఎన్నికల కమిషన్?పై కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై మాజీ కేంద్ర మంత్రి ఉమాభారతి స్పందించారు. 'కేవలం ఎన్నికల కమిషన్‌తో ఎలక్షన్లలో గెలవలేం. ప్రజల హృదయాలను గెలుచుకోవడం ద్వారానే గెలవగలం' అని ఆమె అన్నారు. కాంగ్రెస్ నాయకుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడే ముందు ఆలోచించాలని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవడానికి హోమియోపతి మం దులు వాడాలని ఆయనపై విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఏఎన్?ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయ కురాలు ఉమాభారతి కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్? ఎన్నికల్లో గెలవలేక పోయిందని, అది తుడిచిపెట్టుకుపోతోందని విమర్శించారు. ఎన్నికల కమిషన్?తో ఎన్నికల్లో గెలవలేం. ప్రజల హృదయాలను గెలుచుకోవడం ద్వారానే గెలవగలుగుతాం అనేది రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలన్నారు. ముందుగా ప్రజల హృదయాలను గెలుచుకోవడం నేర్చుకోమని రాహుల్‌కు సూచించారు."మీరు సాయుధ దళాలను అగౌరపరుస్తున్నారు. ఆర్టికల్ 370 పునరు ద్ధరణ గురించి మాట్లాడుతున్నారు. అయోధ్యలో నిర్మించిన రామాలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానం ఉన్నప్పటికీ మీరు? హాజరు కాలేదు. జాతీయ గర్వానికి సంబం ధించిన అన్ని విషయా లను మీరు విస్మరిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ సలహా దారులు తాము ఎన్నికల్లో గెలుస్తామని, ప్రజలు వారి నియంత్రణలో ఉన్నాం´ని అనుకు న్నారు. కానీ ఆమె ఓడిపోయారు. ఓటర్లు ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయం వారి చేతిల్లోనే ఉంటుంది"

# అన్ని రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖ



**చెన్నై:** కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. నిజమైన సమా ఖ్య విధానాన్ని బలోపేతం చేయాలని అందులో కోరారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాన్ని అధ్యయనం చేయడానికి తమిళ నాడు సర్కార్ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ వెబ్‌సైట్‌లో తమ అభిప్రాయాలను పంచుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రాధా న్యాలను ప్రభావితం చేస్తాయి "కేంద్ర స్థాయిలో పెద్ద మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. అవి రాష్ట్ర విధులను ఖూనీ చేస్తాయి. ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లకు సంబంధించిన షరతులను, కేంద్ర పథకాల మార్గదర్శకాలను, కొన్ని ఆమోదాలను, రాష్ట్ర ప్రాధాన్యాలను అవి ప్రభావితం చేస్తాయి" అని స్టాలిన్ తన లేఖ? లేఖలో ఆరోపించారు. "ఇప్పుడు మనం నిర్ణయాత్మక సమయంలో ఉన్నాం. ఈ పరిణామాలను తిరిగి అంచనా వేయడం, నిజమైన సమాఖ్యవాదాన్ని బలోపేతం చేసే భవిష్యత్తు ప్రణాళికను సృష్టించడం అవసరం" అని స్టాలిన్ అన్నారు.ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు కేంద్రం, రాష్ట్రాల సంబంధాలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ గురించి ప్రస్తావించారు స్టాలిన్. ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ మాజీ వైస్- ఛాన్సలర్ కె. అశోక్ వర్ధన్ శెట్టి, తమిళనాడు ప్లానింగ్ కమిషన్ మాజీ వైస్- ఛాన్స?లర్ ఎం. నాగనాథన్ ఆ కమిటీలో ప్యానెల్ సభ్యులుగా ఉన్నారని స్టాలిన్ తెలిపారు.వివరణాత్మక ప్రతిస్పందనలను ఇవ్వండిఆ కమిటీ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అభిప్రాయాలను సేకరించడానికి ఒక ఆన్‌లైన్ ప్రశ్నాపత్రాన్ని సిద్ధం చేసిందని స్టాలిన్ వెల్లడించారు. ఆగస్టు 23వ తేదీన కేంద్రం- రాష్ట్ర సంబంధాలపై జరిగిన సెమినార్‌లో ఆయన దీనిని ప్రారంభించారు. ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, సంబంధిత విభాగాలు ప్రశ్నాపత్రాన్ని పరిశీలించి వివరణాత్మక ప్రతిస్పందనలను అందించాలని ఆయన కోరారు.క్రియాశీల భాగస్వామ్యం అమూల్యమైనది!

అన్ని రాష్ట్రాల సమష్టి సంకల్పాన్ని ప్రతిబింబించే పత్రాన్ని రూపొందించడంలో, దేశ సమాఖ్య పునాదులను బలోపేతం చేయడంలో క్రియాశీల భాగస్వామ్యం అమూల్యమైనదని స్టాలిన్ అన్నారు. అటువంటి ప్రయత్నం రాజకీయాలు, పక్షపాతానికి అతీతంగా ఉంటుందని తమిళనాడు ముఖ్యమంత్రి తెలిపారు. అంతా కలిసి, మన రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తిని పునరుద్ధరించుకుందామని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు బలమైన, న్యాయమైన, సమాఖ్యమైన ఐక్యతను అందిద్దామని చెప్పారు.ముందు సమావేశం- ఆ తర్వాత లేఖఅయితే దేశంలోని సంకీర్ణ పార్టీలు పాలించే రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు, కేరళ ఆర్థిక మంత్రి కేఎన్ బాల గోపాల్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కర్ణాటక రెవెన్యూ మంత్రి కృష్ణ బైరే గౌడ ఆ సమావేశంలో పాల్గొన్నారు.

# జమ్ముకశ్మీర్ లో ఎన్‌కౌంటర్ 'హ్యూమన్ జీపీఎస్'గా పేరొందిన ఉగ్రవాది బగు ఖాన్ హతం



**జమ్ముకశ్మీర్ :** ఆపరేషన్ సిందూర్'తో మొదలైన ఉగ్రవాదుల ఏరివేత ఇప్పటికీ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో 'హ్యూమన్ జీపీఎస్'గా పేరొందిన ఉగ్రవాది హతమయ్యాడు. ఉగ్రకుట్రలు పన్నడం, సరిహద్దు వెంబడి చొరబాట్లకు మూలమైన బగు ఖాన్ అలియాస్ సమందర్ చాచాను శనివారం భారత భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. కరుడుగట్టిన ఉగ్రవాది అయిన బగుఖాన్ 1995 నుంచి పాక్ అక్రమిత కశ్మీర్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాడు. భారత్‌లో విధ్వంస కాండకు వ్యూహ రచన చేయడంతో పాటు ఉగ్రమూకల్ని సరిహద్దు దాటించడంలో కీలకమైన పాత్ర పోషించిన బగు ఈసారి తప్పించుకోలేకపో యాడు.శనివారం మరొక టెర్రరిస్ట్‌తో కలిసి నౌషెరా నార్ ప్రాంతంలో బార్డర్ దాటబోయాడు బగు. వాళ్లను అడ్డుకునేందుకు భారత సైన్యం కాల్పులు జరిపింది. ఇరువర్గాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లో బగు సహ అతడితో వచ్చిన మరో ఉగ్రవాదిని సైన్యం హతమార్చింది. గురెజ్ సెక్టార్ నుంచి వందకు పైగా జరిగిన చొరబాటు ప్రయత్నాల్లో బగు ఖాన్ హస్తం ఉందని.. వీటిలో చాలావరకూ విజయవంతం అయ్యాయని భారత సరిహద్దు దళాలు పేర్కొన్నాయి.బగా ఖాన్ తొలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. అతడు హిజ్‌బుల్ కమాండర్‌గా ఉన్నప్పుడు ప్రతి ఉగ్రదాడి ప్రణాళికలో పాల్గొన్నాడు. సరహద్దు ప్రాంతాలపై పూర్తి అవగాహన కలిగిన బగా గురెజ్, సమీప ప్రాంతాల నుంచి పలువురిని లైన్ ఆఫ్ కంట్రోల్ దాటించడంలో కీలకంగా వ్యవహరించాడు. కొన్నేళ్లుగా భారత సైన్యం నుంచి తప్పించుకు తిరుగుతున్న అతడు హతమయ్యాడు. అతడి చావుతో పీఓకేలోని ఉగ్రమూకలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే.

# జమ్మూకశ్మీర్‌లో కొండచరియలు విరిగిపడి 10మంది మృతి



**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు ముంచెత్తున్నాయి. రియాసి జిల్లా, మహోర్‌లోని మారుమూల గ్రామమైన బద్దర్‌లో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీనితో ఒకే కుటుంబంలోని ఏడుగురు మరణించారు. అందులో తల్లిదండ్రులు సహా ఐదుగురు చిన్న పిల్లలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాంబాన్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, నలుగురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు.కొట్టుకుపోయిన ఇళ్లు'రియాసి జిల్లాలోని బద్దర్ గ్రామంలో కొండ చరియలు విరిగిపడి నివాస భవనంపై పడ్డాయి. దీనితో ఆ భవనం నేలమట్టం అయ్యింది. అందులో చిక్కుకున్న ఏడుగురు మరణించారు. మృతదేహాలను వెలికి తీసేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. భారీ వరదల వల్ల ఈ ప్రాంతంలోని పలు ఇళ్లు కూడా కొట్టుకుపోయాయి, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. వరదల ధాటికి పలువురు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కనుగొనేందుకు స్థానిక అధికారులను బృందాలుగా పంపుతున్నాం' అని అధికారులు తెలిపారు.భారీ వర్షాలు కురిసే అవకాశంమరోవైపు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. శని, ఆదివారాల్లో పూంఛ్, కిశ్త్‌వాడ్, జమ్మూ, రాంబన్, ఉధంపుర్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దీనితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లాలని అధికారులు కోరారు.జమ్మూకశ్మీర్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడి శ్రీనగర్ జాతీయరహదారితో సహా పలు ప్రాంతాల్లోని ప్రధాన మార్గాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా ఉధంపుర్ జిల్లాలోని జఖేనీ, చెనాని మధ్య కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇక్కడ రెండు వేలకుపైగా వాహనాలు నిలిచిపోయాయి.క్లౌడ్ బరస్ట్ అంటే ఏమిటిసాధారణంగా ఒక నిర్దిష్ట ప్రాంతంలో తక్కువ వ్యవధిలో భారీగా వర్షం పడడాన్ని క్లౌడ్ బరస్ట్ అని అంటారు. టెక్నికల్?గా చెప్పాలంటే, ఒక ప్రాంతంలో గంటలోపు 100 మి.మీ వర్షపాతం పడితే దానిని క్లౌడ్ బరెస్ట్ అని అంటారు. దీని వల్ల కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉంటుంది. దీని వల్ల కొండపై నుంచి భారీ రాళ్లు, చెట్లు కింద జారిపడి, వాటి మార్గంలో ఉన్నవన్నీ నాశనం అవుతాయి.భారీగా ప్రాణ, ఆస్తి నష్టం ఆగస్టు 26న రియాసిలోని కాట్రా ప్రాంతంలో వైష్ణోదేవి మందిరం సమీపంలో కొండచరియలు విరిగిపడి దాదాపు 35 మంది చనిపోగా, డజన్ల మంది తీవ్రంగా గాయపడ్డారు. దొడా జిల్లాలో వచ్చిన ఆకస్మిక వరదల్లో చిక్కుకుని నలుగురు మృతి చెందారు. అంతకు ముందు ఆగస్టు 14న మచైల్ మాతా ఆలయానికి వెళ్లే మార్గంలోని చిసోటి గ్రామం వద్ద క్లౌడ్ బరస్ట్? జరిగి 60 మందికి పైగా మరణించగా, వందల మంది గాయపడ్డారు. అనేక మంది గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు. జమ్మూకశ్మీర్? సహా, అనేక ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండ చరియలు విరిగిపడడం లాంటి ప్రకృతి విపత్తుల వల్ల చాలా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన విషయం తెలిసిందే.

# టీటీఈ దగ్గరే ఇకపై టికెట్ కొనుక్కోవచ్చు




**ఢిల్లీ:** రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. టికెట్ల కోసం ఇకపై రైల్వే స్టేషన్లలో క్యూలైన్లలో నిల్చోవాల్సిన అవసరం లేదు. బస్సులో మాదిరిగానే రైలులోనే ఇకపై టికెట్లను తీసుకోవచ్చు. టీటీఈలు, టికెట్ తనిఖీ బృందాలు ఈ టికెట్లను జారీ చేయనున్నాయి.రైల్వే స్టేషన్లలోని టికెట్ కౌంటర్ల వద్ద రద్దీ నుంచి ఉపశమనం కలిగించేందుకు రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మొబైల్ టికెటింగ్‌ను రాయ్‌పూర్ రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. టీటీఈ, టికెట్ తనిఖీ బృందానికి అరచేతిలో ఇమిడి ఉండే పరికరాన్ని అందజేశారు. వాటి సాయంతో ప్రయాణికులు ఎంతమంది, ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్న వివరాలను నమోదు చేస్తున్నారు. అనంతరం వారికి అందజేసిన ప్రింటర్ల ద్వారా టికెట్లు జారీ చేస్తున్నారు. ఈ విధానాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా అన్ని మేజర్ స్టేషన్లలో ప్రవేశపెట్టేందుకు రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ట్రంప్ ఎక్కడ మిస్సింగ్'పై ఆందోళన



**అమెరికా:** అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవెల్ ఆఫీస్ లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక అనారోగ్యం వార్తల వేళ ట్రంప్ 'అదృశ్యం' వార్తలు జోరుగా ప్రచారం జరుగుతున్నాయి. ఏది చెప్పాలన్నా నిమిషాల్లో మీడియా ముందు ప్రత్యక్షమయ్యే అధ్యక్షుడు.. రెండు రోజులుగా బాహ్యప్రపంచానికి కనిపించట్లేదు ఎలాంటి మీడియా సమావేశాలనూ నిర్వహించట్లేదు. వారాంతంలో కూడా పబ్లిక్ ఈవెంట్లు వైట్‌హౌస్ షెడ్యూల్‌లో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో 'అధ్యక్షుడు ట్రంప్‌కు ఏమైంది..? ఆయన ఎక్కడ ఉన్నారు..? అసలు ఏం జరుగుతోంది?' వంటి పోస్టులు నెట్టింట దర్శనమిస్తున్నాయి. కొందరు 'ట్రంప్ చనిపోతే' అంటూ పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం ఎక్స్‌లో అధ్యక్షుడి ఆరోగ్యంపై ఊహాగానాలు.అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్‌తో భేటీ సందర్భంగా ట్రంప్ చేతిపై కమిలిన గాయాలు కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఆయన ఎక్కడఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక భాగంలో ఇలాంటి గాయాలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తా.. జేడీ వాన్స్మరోవైపు ట్రంప్ అనారోగ్యం వార్తల వేళ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ సంచలన కామెంట్స్ చేశారు. యూఎస్ఏ టుడేతో మాట్లాడిన జేడీ వాన్స్.. ట్రంప్ ఆరోగ్యంపై మాట్లాడారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే వచ్చిన కథనాలు అమెరికా ప్రజల్లో ఆందోళన రేకెత్తించాయి. అందులో వాస్తవం లేదు. ట్రంప్ ప్రస్తుతం ఆరోగ్యంగా, చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు భయంకరమైన విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ, వాటన్నింటినీ దాటుకొని తన పదవీ కాలాన్ని ట్రంప్ పూర్తి చేస్తారని ఆశిస్తున్నా. అమెరికా ప్రజలకు ఇంకా గొప్ప పనులు చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. ఒకవేళ ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# చరిత్ర సృష్టించిన జమ్మూకశ్మీర్ బౌలర్

## 47 ఏళ్ల క్రితం నాటి కపిల్‌దేవ్ రికార్డు బ్రేక్



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీ .. దేశవాళీ క్రికెట్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. నార్త్ జోన్ బౌలర్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతను ఈ రికార్డును నెలకొల్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో 28 ఏళ్ల బౌలర్ తన పేస్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 53వ ఓవర్‌లో వరుసగా విరాట్ సింగ్, మానిషి, ముక్తార్ హుసేన్ వికెట్లను తీసుకున్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో తొలి బంతికే సూరజ్ సింధూ జైస్వాల్ వికెట్‌ను తీసుకున్నాడతను. దులీప్ ట్రోఫీ టోర్నీలో హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో కపిల్ దేవ్ ఫస్ట్ ఉన్నారు. 1978లో నార్త్ జోన్ వర్సెస్ వెస్ట్ జోన్ మ్యాచ్‌లో కపిల్ హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత 2001లో వెస్ట్ జోన్ వర్సెస్ ఈస్ట్ జోన్ మ్యాచ్‌లో సాయి రాజ్ బహుతులే హ్యాట్రిక్ తీశాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో నబీ 10.1 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. బౌలర్ నబీ 2020లో జమ్మూకశ్మీర్ తరపున అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది క్వార్టర్స్‌లో కర్నాటకపై మూడు వికెట్లు తీసుకున్నాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేదు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు తీసుకున్నాడు. 18.50 యావరేజ్‌తో రెండు సార్లు అయిదేసి వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత రెండేళ్ల పాటు అతను క్రికెట్ ఆడలేదు. మళ్లీ గత సీజన్‌లో రంజీ ట్రోఫీ మ్యాచుల్లో చెలరేగాడు. 9 మ్యాచుల్లో 13 సగటుతో అతను 49 వికెట్లు తీసుకున్నాడు.

# రూపీ 88.09 ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ విలువ



డాలర్‌తో పోల్చితే మరో 51 పైసలు పతనం

ముంబై, ఆగస్టు 29 : రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం ట్రేడింగ్‌లో తొలిసారి 88 మార్కును దాటేసింది. ఈ క్రమంలోనే డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ వాల్యూ 51 పైసలు పడిపోయి 88.09 వద్దకు చేరింది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 5న నమోదైన కనిష్ఠ స్థాయి (87.88) కనుమరుగై పోయినట్టైంది. ఇక ఒకానొక దశలోనైతే 88.33 వద్దకు క్షీణించడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 10న 87.95 స్థాయికి పడిపోగా.. మళ్లీ ఇప్పుడే అంతకంటే ఎక్కువగా దిగజారింది. అయితే ట్రంప్ టారిఫ్‌లు, భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న ఉత్కంఠ, దేశం నుంచి తరలిపోతున్న విదేశీ కరెన్సీ నిధులు.. ఇవన్నీ కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. దిగుమతులు భారం అసలే ట్రంప్ టారిఫ్‌లతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారత్‌ను.. రూపాయి విలువ పతనం మరింతగా కుంగదీస్తున్నది. దిగుమతులు ఇంకా భారం కానున్నాయి మరి. దీంతో ద్రవ్యోల్బణం భయాలు వెంటాడుతున్నాయి. చివరకు దేశ ఆర్థిక వృద్ధిరేటు బలహీనపడేలా పరిస్థితులు వెళ్తున్నాయి. ఫారెక్స్ నిల్వలు డౌన్‌దేశంలోని ఫారెక్స్ నిల్వలు మరింత క్షీణించాయి. ఈ నెల 22తో ముగిసిన వారంలో 4.386 బిలియన్ డాలర్లు పడిపోయాయి. దీంతో 690.72 బిలియన్ డాలర్లకు భారత్‌లో డాలర్ నిల్వలు దిగజారినట్టు ఆర్బీఐ శుక్రవారం తెలిపింది.

# విదేశీ లీగ్స్‌లో అశ్విన్



అంతర్జాతీయ క్రికెట్‌కు.. ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్‌తదుపరి ఏ నిర్ణయం ఏంటీ? అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఐపీఎల్లో అత్యధిక వికెట్ల వీరుల జాబితాలో ఐదో స్థానంలో ఉన్న యశ్ ఇకపై ఏ లీగ్‌లో ఆడుతాడు? అనేది త్వరలోనే తెలియనుంది. ఈ వెటరన్ ప్లేయర్ మాత్రం విదేశీ టీ20 లీగ్స్‌పై ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. 16 ఏళ్ల ఐపీఎల్ కెరీర్లో పొట్టి ఫార్మాట్ గురించి అణువణువు తెలుసుకున్న అశ్విన్ పలు విదేశీ ఫ్రాంచైజీలను ఆకర్షిస్తున్నాడు. మ్యాచ్ విన్నర్ అయిన ఈ స్పిన్ ఆల్‌రౌండర్‌ను దక్కించుకునేందుకు పలు జట్లు పోటీపడుతున్నాయి. వీటిలో హండ్రెడ్ లీగమేజర్ లీగ్ క్రికెట్, ఇంటర్నేషనల్ టీ20, ఎస్ఏ20.. వంటివి అశ్విన్‌తో ఒప్పందం కుదుర్చుకునేందుకు పావులు కదుపుతున్నాయి. భారత జట్టు తరఫున, ఐపీఎల్‌లో ఐదు జట్ల తరఫున చిరస్మరణీయ ప్రదర్శన చేసిన బౌలర్ అశ్విన్. క్యారమ్ బాల్స్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టించే అతడు ఇకపై విదేశాల్లో తన స్పిన్ మ్యాజిక్ చూపించాలని భావిస్తున్నాడు. ఈ తమిళ తంబీ రికార్డులు తెలిసి అతడిపై కోట్లు కుమ్మరించేందుకు పలు విదేశీ లీగ్ జట్ల యజమానులు కాచుకొని ఉన్నారు. ఇంగ్లండ్ గడ్డపై జరుగుతున్న ది హండ్రెడ్ లీగ్‌లోని జట్లు అశ్విన్‌తో ఒప్పందం కోసం తహతహలాడుతున్నాయి. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ ఫ్రాంచైజీలు, యూఈఏలోని ఐఎల్‌టీ20, దక్షిణాఫ్రికాలో కొనసాగుతున్న ఎస్ఏ20 లీగ్ జట్లు కూడా ఈ వెటరన్ ప్లేయర్‌ను సొంతం చేసుకోవాలని అనుకుంటున్నాయి. ఇవేవీ కుదరకుంటే. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచిన అశ్విన్ ఐపీఎల్‌కు టాటా చెప్పాడు. ప్రస్తుతం అతడికి 38 ఏళ్లు. స్పిన్నర్ కాబట్టి మరో రెండు మూడేళ్లు ఆడగల సామర్థ్యం అతడి సొంతం. అయితే.. ఈ స్పిన్ దిగ్గజం అవసరమైతే కోచ్‌గానూ అవతారం ఎత్తేందుకు సిద్దమవుతున్నాడు. ఇవేవీ కుదరకుంటే కామెంటేటర్‌గానూ అశ్విన్ రాణించే అవకాశాల్ని కొట్టిపారేయలేం.

# జీడీపీ హుషారు రూపాయి బేజారు




**జూన్ త్రైమాసిక వృద్ధి 7.8%**
**అంచనాలను మించి పరుగు**
**జీవితకాల కనిష్ఠానికి రూపాయి**
**ఒక్క రోజులో 51 పైసలు డౌన్**

న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో (క్యూ1) అంచనాల ను మించి 7.8% వృద్ధి రేటును నమోదు చేసింది. తొలి త్రైమాసికానికి ఇటీవల ఆర్‌బీఐ ప్రకటించిన అంచనా 6.5% కన్నా ఇది చాలా అధికం. ఇది ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి. ఆ రకంగా ప్రపంచంలో త్వరితగతిన వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని భారత్ నిలబెట్టుకుంది. గత ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో నమోదైన వృద్ధి రేటు 8.4% తర్వాత నమోదైన గరిష్ఠ స్థాయి ఇదే. కాగా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో చైనా ఆర్థిక వృద్ధి రేటు 5.2 శాతానికే పరిమితం అయింది. అయితే ఇది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు అమలులోకి రాక ముందు పరిస్థితి. ఇప్పుడు భారత ఉత్పత్తులపై 50% సుంకాలు అమలులోకి రావడంతో టెక్స్‌టైల్స్ సహా కీలక ఎగుమతి రంగాలు డీలా పడి వృద్ధి అంచనాలను తలకిందులు చేయవచ్చని పరిశీలకులంటున్నారు. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎసఓ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం వ్యవసాయ రంగం క్యూ1లో బలమైన వృద్ధి రేటు నమోదు కావడానికి ఊతం ఇచ్చింది. అలాగే వాణిజ్యం, హోటళ్లు, ఆర్థిక, రియల్ ఎస్టేట్ రంగాలు సహా సేవల రంగం కూడా ఈ వృద్ధికి బాసటగా నిలిచింది. ఎన్ఎసఓ గణాంకాల్లోని ప్రధానాంశాలు..వ్యవసాయ రంగం క్యూ1లో 3.7% వృద్ధి రేటు నమోదు చేసింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ రంగం వృద్ధి రేటు 1.5 శాతంగా ఉంది. తయారీ రంగం వృద్ధి మాత్రం మందకొడిగా ఉంది. ఈ రంగం వృద్ధి రేటు 7.6% నుంచి 7.7 శాతానికి పెరిగింది. స్థిర ధరల్లో ఆర్థిక వ్యవస్థ విలువ గత ఏడాది క్యూ1తో పోల్చితే రూ.44.41 లక్షల కోట్ల నుంచి రూ.47.89 లక్షల కోట్లకు పెరిగింది. అంటే వృద్ధి రేటు 7.8 శాతంతో సమానం. ప్రస్తుత ధరల ప్రకారం ఆర్థిక వ్యవస్థ విలువ రూ.రూ.86.05 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.79.08 లక్షల కోట్లతో పోల్చితే వృద్ధిరేటు 8.8 శాతంగా ఉంది. ప్రభుత్వ తుది వినియోగ వ్యయం బలమైన పునరుజ్జీవంతో 4% నుంచి 9.7 శాతానికి పెరిగింది. రిటైల్ ప్రైవేట్ తుది వినియోగ వ్యయం మాత్రం 8.3% నుంచి 7 శాతానికి దిగజారింది. స్థిర ధరల ప్రకారం స్థూల స్థిర పెట్టుబడులు 6.7% నుంచి 7.8 శాతానికి పెరిగాయి. విభిన్న విధానాల ద్వారా జీడీపిఅంటే వృద్ధి రేటు 7.8 శాతంతో మదింపులో ఏర్పడిన వ్యత్యాసం రూ.33,384 కోట్ల నుంచి రూ.1.11 లక్షల కోట్లకు పెరిగింది. పాతాళానికి రూపాయిట్రంప్ సుంకాల ప్రభావం ఫారెక్స్ మార్కెట్‌పై తీవ్రంగా పడింది. శుక్రవారం అమెరికా డాలర్ మారకంలో రూపాయి తొలిసారిగా 88 కన్నా దిగజారింది. శుక్రవారం ఉదయం 87.73 వద్ద ప్రారంభమైన రూపాయి త్వరితగతిన దిగజారుతూ ఒక దశలో 88.33 వరకు కూడా పడిపోయింది. చివరికి నష్టాన్ని 51 పైసలకు పరిమితం చేసుకుని 88.09 వద్ద ముగిసింది. ఈ రెండూ జీవితకాల కనిష్ఠ స్థాయిలే. కాగా గురువారం నాడు రూపాయి 11 పైసలు నష్టపోయి 87.58 వద్ద ముగిసింది.

# 8 ఫోర్లు, 15 సిక్స్‌లు 42 బంతుల్లో సెంచరీ



ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ కెప్టెన్ నితీష్ రాణా బ్యాట్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. అతను సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్‌పై కేవలం 42 బంతుల్లో సెంచరీ చేసి తన జట్టును ఈ లీగ్‌లో క్వాలిఫైయర్-2కి తీసుకెళ్లాడు. ఈ సమయంలో, అతను 15 సిక్సర్లు కొట్టాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన నితీష్ రాణా, మ్యాచ్ సమయంలో ఏ బౌలర్‌ను కూడా వదిలిపెట్టలేదు. అందరిని దారుణంగా బాదేశాడు. ఈ క్రమంలో సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్ స్పిన్నర్ దిగ్వేష్ రాఠితో కూడా గొడవకు దిగాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. నితీష్ రాణా తుఫాన్ ఇన్నింగ్స్..ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, వెస్ట్ ఢిల్లీ లయన్స్ 17 బంతులు మిగిలి ఉండగానే ఏడు వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. వెస్ట్ ఢిల్లీ కెప్టెన్ నితీష్ రాణా కేవలం 42 బంతుల్లోనే సెంచరీ సాధించడం ద్వారా ఈ మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షంగా మార్చాడు. అతను 55 బంతుల్లో 8 ఫోర్లు, 15 సిక్సర్లతో అజేయంగా 134 పరుగులు చేశాడు. ఆడింది 4 మ్యాచ్‌లే.. కట్‌చేస్తే.. ప్రపంచ రికార్డ్‌నే మడతెట్టేశాడుఈ సమయంలో, అతను దక్షిణ ఢిల్లీ బౌలర్లందరినీ చిత్తు చేశాడు. దిగ్వేష్ రతి వేసిన ఒక ఓవర్‌లో నితీష్ వరుసగా 3 సిక్సర్లు కొట్టాడు. ఈ ఓవర్‌లో దిగ్వేష్ రతి 20 పరుగులు ఇచ్చాడు. నితీష్ రాణాతో పాటు, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ క్రిస్ యాదవ్ 22 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 31 పరుగులు చేశాడు. మయాంక్ గోసైన్ 15 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణ ఢిల్లీ తరపున సుమిత్ కుమార్ బెనివాల్ రెండు వికెట్లు పడగొట్టాడు. అమన్ భారతికి ఒక వికెట్ దక్కింది. దీనికి ముందు, దక్షిణ ఢిల్లీ బ్యాట్స్‌మెన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు.

# బంగారం ధరల్లో మళ్లీ పెరుగుదల



భారత్‌లో బంగారం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. పండుగ సీజన్‌తో పాటు అంతర్జాతీయ పరిణామాలు కూడా బంగారం ధరలకు రెక్కలొచ్చేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,03,320కు చేరుకుంది (%+శీశ్రీ.ు =ఫ్వ శీఅ=ూాబప్త్ర% 30). ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.94,710, 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.77,490గా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800కు చేరుకుంది. ప్లాటినం ధర కూడా స్వల్పంగా పెరిగి రూ.38,160కు చేరింది. దేశంలో పండుగ సీజన్‌తో పాటు భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనా బంగారం ధరలు పెరిగేలా చేస్తున్నాయని స్టాక్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# ఈ స్కీమ్‌లో ఒక్కసారి ఇన్వెస్ట్ చేస్తే చాలు నెలకు 1 లక్ష రూపాయలు




పదవీ విరమణ తర్వాత డబ్బు గురించి ఆందోళన చెందుతున్నారా? ఇందు కోసం ఎల్ఐసీలో ఓ ప్రత్యేక స్కీమ్ ఉంది. ఈ పథకం పేరు %బూ×జ% జీవన్ శాంతి పథకం. ఈ స్కీమ్‌లో అతిపెద్ద లక్షణం ఏమిటంటే మీరు ఒక్కసారి మాత్రమే డబ్బు పెట్టుబడి పెట్టాలి. ఆ తర్వాత మీకు జీవితాంతం పెన్షన్ లభిస్తుంది. అంటే మీ ఆదాయం పదవీ విరమణ తర్వాత కూడా ఉంటుంది. అలాగే మీరు ఆర్థికంగా బలంగా ఉంటారు. ఈ ప్లాన్ సింగిల్ ప్రీమియం పాలసీ. అంటే మీరు ఒకసారి మాత్రమే పెట్టుబడి పెట్టాలి. ఈ ప్లాన్‌లో కనీస మొత్తం రూ. 1.5 లక్షల నుండి ప్రారంభమవుతుంది. మీ సౌలభ్యం ప్రకారం.. మీరు దీని కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడి ఎంత ఎక్కువగా ఉంటే పెన్షన్ అంత ఎక్కువగా ఉంటుంది. ఈ ప్లాన్‌ను 30 నుండి 79 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు కొనుగోలు చేయవచ్చు. అంటే ఇది యువకులు, వృద్ధులు ఇద్దరికీ సరైన ఎంపిక. ఒకసారి పెట్టుబడి పెట్టండి.. జీవితాంతం ప్రయోజనాలను పొందండి:మీరు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే 5 సంవత్సరాల తర్వాత మీ పెన్షన్ తీసుకోవడం ప్రారంభించవచ్చు. ఉదాహరణకు మీరు 55 సంవత్సరాల వయస్సు గలవారైతే, రూ. 11 లక్షలు పెట్టుబడి పెడితే 5 సంవత్సరాల తర్వాత అంటే 60 సంవత్సరాల వయస్సు నుండి మీకు ప్రతి సంవత్సరం దాదాపు రూ. 1 లక్ష పెన్షన్ రావడం ప్రారంభమవుతుంది. మీరు మీ సౌలభ్యం ప్రకారం నెలవారీ, మూడు నెలలు, ఆరు నెలలు లేదా వార్షికంగా కూడా ఈ పెన్షన్ తీసుకోవచ్చు. రెండు రకాల పెన్షన్ సౌకర్యం:ఈ పథకంలో మొదటిది సింగిల్ లైఫ్ ప్లాన్. దీనిలో ఒకరికి మాత్రమే పెన్షన్ అందుతుంది. అలాగే రెండవది జాయింట్ లైఫ్ ప్లాన్. దీనిలో భార్యాభర్తలిద్దరికీ పెన్షన్ అందుతుంది. జాయింట్ లైఫ్ ప్లాన్‌లోని వ్యక్తులలో ఒకరు మరణిస్తే మిగిలిన డబ్బు వారి నామినీకి అందిస్తారు. ఈ విధంగా మీ కుటుంబం కూడా ఆర్థికంగా సురక్షితంగా ఉంటుంది. లోన్, పాలసీని సరెండర్ చేసే సౌకర్యం:ఈ పథకం మరో పెద్ద లక్షణం ఏమిటంటే, పాలసీ ప్రారంభించిన 3 నెలల తర్వాత మీరు పాలసీపై రుణం తీసుకోవచ్చు. కానీ రుణ మొత్తం మీ వార్షిక పెన్షన్‌లో 50% కంటే ఎక్కువ ఉండకూడదు. మీ అవసరాలు మారాయని లేదా పాలసీ మీకు సరైనది కాదని మీరు భావిస్తే మీరు దానిని ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు.

# క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు. మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు. ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీట్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే

# నారా రోహిత్ 'సుందరకాండ' మెప్పించిందా




లెక్చరర్ ని ప్రేమించిన అమ్మాయి కథతో వెంకటేష్ హీరోగా కె. రాఘవేంద్రరావు రూపొందించిన చిత్రం 'సుందరకాండ'. అయితే దానికి రివర్స్ లో స్టూడెంట్ ని ప్రేమించిన లెక్చరర్ కథతో తయారైన సినిమా తాజా 'సుందరకాండ'. హిట్టు మొహం చూసి చాలా కాలమైన నారా రోహిత్ క్రిటికల్ సబ్జెక్ట్ కి ఓటేశాడు. నైఫ్ ఎడ్జ్ లాంటి ఈ కథని ఎంతో కన్వెసింగ్ గా చెబితే తప్ప ఆడియన్స్ కి డైజెస్ట్ అవదు. మరి కొత్త దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మాతలుగా వచ్చిన ఈ సినిమా జనాలను ఎలా ఆకట్టుకుంటుందో చూద్దాం.కథ: సిద్ధార్థ్ (నారా రోహిత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. నలభైకి దగ్గర్లో ఉంటాడు. కానీ పెళ్లి కాదు. అమ్మాయిల్లో అతనికి నచ్చిన ఐదు గుణాలు ఉండాలని, అలా ఉన్నవాళ్లనే పెళ్లి చేసుకుంటానని ఫిక్స్ అయి కూర్చుంటాడు. అలా చాలామంది అమ్మాయిలను తిరస్కరిస్తాడు. చిన్నప్పుడు స్కూల్లో తన సీనియర్ వైష్ణవి (శ్రీదేవి విజయ్‌కుమార్)లో అతను గమనించిన ఐదు క్వాలిటీస్ తనకు కాబోయే భార్యలో ఉండాలని కోరుకుంటాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతగా చెప్పినా మాట కూడా వినడు. ఉద్యోగ రీత్యా అమెరికా వెళ్తున్న సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో ఐరా (వృతి వాఘాని) సిద్ధార్థ్‌కి తారసపడుతుంది. ఫస్ట్ లుక్‌లోనే ఆమెను ఇష్టపడతాడు. దాంతో అమెరికా ప్రయాణం క్యాన్సిల్ చేసి ఐరాని పెళ్లికి ఒప్పిస్తాడు. ఐరా తల్లితో పెళ్లి విషయం మాట్లాడటానికి వెళ్తే అక్కడొక ట్విస్ట్. ఆ ట్విస్ట్ ఏంటి? చిన్నప్పుడు ఇష్టపడ్డ వైష్ణవి తారసపడటంతో ఏం జరిగింది. సిద్ధార్థ్, ఐరా పెళ్లి జరిగిందా? లేదా? అన్నది కథ. శ్లేషణఏజ్ బార్ అయిన ఓ యువకుడి ప్రేమకథ ఇది. సిద్ధార్థ్ పెళ్లి చూపులు సీన్తో కథ మొదలవుతుంది. తను కోరుకున్న ఐదు గుణాల విషయంలో కాంప్రమైజ్ కాదు సిద్ధార్థ్. ఆ అయిదు గుణాలను చెప్పడానికి కాస్త సమయం తీసుకున్నాడు దర్శకుడు. ఇక చిన్నప్పటి క్లాస్మేట్ శివ (అజయ్)తో ఫైట్ సీన్ అవసరం లేదనిపించింది. ఏదో యాక్షన్ పార్ట్ ఉండాలి అన్నట్లు ఆ సీన్ ఇరికించిన ఫీలింగ్ కలుగుతుంది. ఆ తర్వాత కథ వైజాగ్కి షిఫ్ట్ అవుతుంది. కథలోకి సత్య, బేబీ సునయన రావడంతో పరుగులు తీస్తుంది. అయితే కథ ఇంటర్వెల్కి చేరుకుంటున్న సమయానికి కథలో కాన్ఫ్లిక్ట్ ఏంటనేది తెలిసిపోతుంది. నెక్స్ట్ జరగబోయేది ఇదే అని అర్థమైపోతుంది. అయినా సెకెండాఫ్ ఎంగేజ్ చేసేలా ఉంటుంది. సెకెండాఫ్ ఊహకు దగ్గరగానే ఉన్నా ఏం జరగబోతోంది%ా% దర్శకుడు ఎలా చెప్పగలడు అనే క్యూరియాసిటీని పెంచుతుంది. ఆ ఆసక్తి కలిగించడానికి దర్శకుడు హీరోహీరోయిన్ల మధ్య రాసుకున్న సంభాషణలే కారణం. దానితోపాటు సత్య పాత్ర, ఫ్రెండ్స్ మధ్య సింపుల్ వేలో ఇచ్చిన ఫన్, ఫీల్ గుడ్ సీన్స్ను దర్శకుడు పర్ఫెక్ట్ గా వర్కవుట్ చేయడంతో కాన్ఫ్లిక్ట్ ఇష్యూ పక్కకు వెళ్లిపోయింది. సిద్ధార్థ్, ఐరా, వైష్ణవి ముగ్గురు మధ్య సాగే సున్నితమైన పాయింట్ ఇది. దర్శకుడు చెప్పిన విధానంలో ఏమాత్రం తడబడ్డా సినిమా తేడా కొడుతోంది. తల్లిని ప్రేమించి పిల్లతో పెళ్ళి అనే పాయింట్ ను దర్శకుడు కన్వెన్సింగ్ చెప్పడంలో ఎక్కడా తడబాటుకు లోను కాలేదు. అక్కడే చక్కని సన్నివేశాలు, స్క్రీన్ ప్లే తో బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లి దర్శకుడిగా తనని తాను నిరూపించుకున్నాడు. చివర్లో క్లాస్ పీకిన భావన కలిగినా భావోద్వేగాలు పండంచటంతో బోర్ కొట్టదు. నటీనటుల పనితీరు..నారా రోహిత్ యూత్ ఫుల్ సినిమా చేసి చాలా కాలమైంది. బొద్దుగా ఉన్నా ఇందులో యూత్ ఫుల్ లుక్ లో కనిపించాడు. సిద్ధార్థ్ పాత్రకు న్యాయం చేశాడు. వృతి వాఘునిది కీలకమైన పాత్రే. గ్లామర్ గా, యాక్టివ్ గా కనిపించింది. శ్రీదేవి విజయ్ కుమార్ షాకింగ్ లుక్లో కనిపించింది. టీనేజ్ అమ్మాయిగా, టీనేజ్ దాటిన అమ్మాయికి తల్లిగా రెండు వేరియేషన్స్ పర్ఫెక్ట్గా చూపించింది. ఆమె పాత్రలో నటనకు మంచి స్కోప్ ఉంది. ఇక సినిమాలో మెయిన్ ఎంటర్టైనర్ సత్య అనే చెప్పుకోవాలి. ఆద్యంతం తనదైన శైలి కామెడీతో మెప్పించాడు. భారంగా ఉన్న సన్నివేశాల్లో హాస్యం తో అలరించాడు. తనకు రాసిన ప్రతి డైలాగ్ నవ్వించింది. అతని భార్యగా బేబీ సునయన కూడా మంచి పాత్రే దక్కింది. రోహిత్ కు అక్కగా వాసుకి క్యారెక్టర్ బావుంది. ఉంది. నరేశ్, రూపాలక్ష్మీకి ఈ తరహా పాత్రలు కొత్తేమీ కాదు. ఫ్రెండ్స్ గ్యాంగ్ లో అభినవ్ గోమటం బాగా చేశాడు. అజయ్, వీటీవీ గణేష్ చిన్న పాత్రల్లో మెరిశారు. ప్రదేశ్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ బాగుంది. లియోన్ జేమ్స్ మ్యూజిక్ ఫర్వాలేదు. కొన్ని సన్నివేశాల్లో సౌండింగ్ కాస్త ఎక్కువ అనిపించింది. 'డియర్ ఐరా' పాట బాగుంది. మిగిలిన పాటలు బాగున్నా కథకు స్పీడ్ బ్రేక్ అనిపించేలా ఉన్నాయి. నేపథ్య సంగీతం బాగుంది. పాయింట్లో చిన్నచిన్న లూప్ హోల్స్ ఉన్నా పాత్రలకు దర్శకుడు రాసుకున్న మాటలు ప్లస్ అయ్యాయి. కాలేజ్, సీమంతం సీన్స్ కు కాసంత కత్తెర వేసుంటే క్రిస్పీ గా ఉండేది. ఫైనల్ గా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. పండుగకు చక్కని వినోదాన్ని పంచుతుంది. హిట్ కోసం చూస్తున్న హీరో నారా రోహిత్ కు కమ్ బ్యాక్ అనే చెప్పాలి. ఓ సారి ఫ్యామిలీతో చక్కగా చూసేయవచ్చు

# ఓజీలో టిల్లు రాధిక ఐటెం సాంగ్



ఓజీ.. ఓజీ.. ఓజీ.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ విన్నా ఇదే వినిపిస్తుంది. మరో కొన్నిరోజుల్లో ఓజీ ప్రేక్షకుల ముందుకు రానుంది. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఓజీ. డీవీవీ దానయ్య ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇక ఈసారి సుజీత్ చాలా గట్టిగా కొట్టడానికి ట్రై చేస్తున్నాడు. దానికోసమే స్టార్ క్యాస్టింగ్ మొత్తాన్ని రంగంలోకి దింపాడు. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తుండగా.. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, నారా రోహిత్ కు కాబోయే భార్య సిరి లేళ్ల లాంటివారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ హైప్ తోనే సతమతమవుతుంటే.. సుజీత్ ఇక్కడితో ఆగకుండా మరో హాట్ బ్యూటీని కూడా రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. డీజే టిల్లుతో ఓవర్ నైట్ స్టార్ గా మారిన నేహా శెట్టి ఓజీలో నటిస్తుంది. ఈ విషయాన్నీ ఆమె స్వయంగా ఒకషాప్ ఓపెనింగ్ ఈవెంట్ లో చెప్పుకొచ్చింది. అయితే అది ఏ క్యారెక్టర్ అనేది రివీల్ చేయలేదు. అందుతున్న సమాచారం ప్రకారం.. ఓజీలో నేహా ఐటెంసాంగ్ లో నటిస్తుందని అంటున్నారు. క్యారెక్టర్ తో పాటు ఒక సాంగ్ లో నటించి కనుమరుగవుతుందని టాక్ నడుస్తోంది. నిజంగా నేహాకు ఇది లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు.రాధికా అనే బ్రాండ్ తరువాత నేహా అంతటి విజయాన్ని దక్కించుకోలేకపోయింది. స్టార్ హీరోల సరసన అవకాశాలు వచ్చినా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఇప్పుడు ఓజీలో ఒక చిన్న పాత్రలో కనిపించినా ఆమెకుగుర్తింపు లభిస్తుంది. సాంగ్ హిట్ అయినా.. లేక క్యారెక్టర్ కనెక్ట్ అయినా అమ్మడని ఆపడం ఎవరి తరం కాదు అని చెప్పొచ్చు. సుజీత్ చివరి సినిమా సాహోలో ఐటెంసాంగ్ ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో అందరికీ తెల్సిందే. ఈసారి అంతకుమించి ఉండాలని కుర్ర డైరెక్టర్ ప్లాన్ చేస్తున్నాడు. మరి ఎన్నో అంచనాల నడుమ సెప్టెంబర్ 25 న ఓజీ రిలీజ్ అవుతున్న ఈ సినిమా రికార్డులను సృష్టిస్తుందో చూడాలి.

# విశాల్ ఆస్తులు ఎన్ని కోట్లు ఉన్నాయో తెలుసా



తమిళ చిత్రపరిశ్రమలోని స్టార్ హీరోలలో విశాల్ ఒకరు. ఎక్కువగా యాక్షన్ సినిమాలతో వరుస హిట్స్ అందుకున్నారు. దాదాపు 24 ఏళ్లుగా సినీరంగంలో చక్రం తిప్పుతున్న విశాల్.. కొన్ని నెలలుగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో నటి సాయి ధన్సికను పెళ్లి చేసుకోబోతున్నట్లు ఇటీవల అధికారికంగా ప్రకటించారు. వీరిద్దరి వివాహం ఈ ఏడాది చివర్లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆగస్ట్ 29న ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో ఇద్దరి నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోస్ తన ఇన్ స్టాలో విశాల్ షేర్ చేయడంతో క్షణాల్లో వైరల్ గా మారాయి. దీంతో ఇప్పుడు విశాల్ పెళ్లి తేదీ, అతడి పర్సనల్ లైఫ్, ఆస్తుల గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు.

# అల్లు కుటుంబంలో విషాదం చిరంజీవి ఎదుట అల్లు అర్జున్ కంటతడి



అల్లు కుటుంబంలో విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ నానమ్మ, అల్లు అరవింద్ తల్లి అల్లు కనకరత్నమ్మ (94) కన్నుమూయడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న కనకరత్నమ్మ శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. దీంతో అల్లు కుటుంబంతో పాటు మెగా కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు అల్లు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె భౌతికకాయాన్ని అల్లు అరవింద్ నివాసానికి తరలించగా, ఈరోజు మధ్యాహ్నం కోకాపేటలో అంత్యక్రియలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో అల్లు నివాసానికి చేరుకుంటున్నారు. అల్లు కనకరత్నమ్మ దివంగత హాస్యనటుడు అల్లు రామలింగయ్య సతీమణి. మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖకు ఆమె స్వయానా తల్లి. ఈ విషాద సమయంలో మెగా కుటుంబ సభ్యులు కూడా అల్లు అరవింద్ ఇంటికి చేరుకుంటున్నారు.ఇక నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు.భిలాషులు పెద్ద సంఖ్యలో అల్లు నివాసానికి అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టుకున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

# అతనితో నాకు పెళ్లైంది ఊహించని షాక్ ఇచ్చిన జాన్వీ



అలనాటి అందాల తార శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో హీరోయిన్ గా రాణిస్తుంది. దఢక్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది జాన్వీ కపూర్. మొన్నటివరకు హిందీలో వరుసగా సినిమాలు చేసి ఆకట్టుకుంది ఈ బ్యూటీ. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోతుంది ఈ చిన్నది.పెట్టింది రూ. 5కోట్లు.. వచ్చింది రూ.60 కోట్లు.. ఇప్పటికీ ఓటీటీలో దుమ్మురేపుతున్న చిన్న సినిమాఇక గత ఏడాది ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటించింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో తెలుగులోకి అడుగుపెట్టింది జాన్వీ. త్వరలోనే దేవర 2 రానుంది. అలాగే మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ సరసన కూడా నటిస్తుంది జాన్వీ కపూర్. బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్దిలో హీరోయిన్ గా నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో జాన్వీ అందాలకు యమా క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది.ఇదెక్కడి ట్విస్ట్ రా మావ..! ఈ సీనియర్ హీరోయిన్ భర్త టాలీవుడ్ హీరోనా..!! ఏ ఏ సినిమాలు చేశాడంటే తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేసింది. గతంలో నేను చాలా సార్లు నాకు పెళ్లయిందని అబద్ధం చెప్పా.. వేరే దేశాలకు వెళ్ళినప్పుడు నేను ఎక్కువగా ఇలా అబద్దాలు చెప్తుంటా.. అమెరికా వెళ్ళినప్పుడు నేను ఏదైనా హొటల్ కు వెళ్ళినప్పుడు అక్కడి వెయిటర్స్, రెస్టారెంట్ వాళ్లు నాకు ఫోన్ నెంబర్లు ఇచ్చేవారు. నేను ఆర్డర్బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్దిలో హీరోయిన్ ఇవ్వక ముందే నా టేబుల్ మీదకు ఫుడ్ వచ్చేస్తుంది.. దాంతో ఏం చేయాలో అర్థం కాక నా స్నేహితుడు ఓరీకి నాకు పెళ్లి అయిందని అబద్ధం చెప్పాను. దాంతో వాళ్లు నన్ను పట్టించుకోవడం మానేశారు. నేను ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను.. అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్.

# ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి కన్నుమూత



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత నటుడు అల్లు రామలింగయ్య భార్య అల్లు కనకరత్నం కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఈరోజు( ఆగస్టు 30 ) తెల్లవారుజామున కన్నుమూశారు. అల్లు కనకరత్నంగారి వయస్సు 94. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ సినిమా పనుల్లో ముంబైలో ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ముంబై నుండి బయలు దేరాడు అల్లు అర్జున్. మధ్యాహ్నం కోకాపేటలో అల్లు కనకరత్నంగారి అంత్యక్రియలు జరగనున్నాయి. అల్లు అరవింద్ తల్లి కన్నుమూయడంతో సినీ ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. సినీ ప్రముఖులు అల్లు కనకరత్నం మృతికి సంతాపం తెలుపుతున్నారు.అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. అల్లు అరవింద్ పలు సినిమాలు నిర్మిస్తున్నారు. బడా సినిమాలతో పాటు చిన్న చిన్న సినిమాలను కూడా ప్రొడ్యూస్ చేస్తున్నారు అల్లు అరవింద్.

# రోషన్ కనకాల 'మోగ్లీ' గ్లింప్స్




యువ కథానాయకుడు రోషన్ కనకాల తన తాజా చిత్రం 'మోగ్లీ 2025'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర యూనిట్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ గ్లింప్స్‌లో హీరో నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభం కావడం విశేషం. ఇందులో రోషన్ కనకాల రగ్గడ్ అవతారంలో, పూర్తి కొత్త లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నాడు. కథానాయికగా సాక్షి మడోల్కర్, విలన్‌గా బండి సరోజ్ కుమార్ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. 2025లో అటవీ నేపథ్యంతో సాగే ఒక ప్రేమకథగా ఈ సినిమా రూపొందుతున్నట్లు గ్లింప్స్‌లో చూపించారు. అటవీ సన్నివేశాలు, గ్రాఫిక్స్ సినిమాపై ఈ గ్లింప్స్‌లో హీరో నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభం కావడం విశేషం. ఇందులో రోషన్ కనకాల రగ్గడ్ అవతారంలో, పూర్తి కొత్త లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నాడు. కథానాయికగా సాక్షి మడోల్కర్,ఆసక్తిని పెంచే విధంగా ఉన్నాయి. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా రామ మారుతి.ఎం, సంగీత దర్శకుడిగా కాలభైరవ పని చేస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794